శ్రీ

ఆంధ్రసాహిత్య
పరిషత్పత్రిక.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము. ౨౨ { శ్రీముఖ నామసంవత్సరము. ఆశ్వయుజ కార్తిక మాసములు. } సంచిక ౪.



కాకినాడ:

కొత్తపల్లి సూర్యరావుచేఁ బరిషత్కార్యాలయమునఁ
బ్రకటింపఁబడినది.

చందా, పోష్టువ్యయములతో సంవత్సరమునకు రు. 3-౦-౦.

విడిసంచిక రు. ౦-౮-౦.

1933.

విషయసూచిక.

ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక.

కాకినాడ.

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము ౨౨. } శ్రీముఖనామసంవత్సరము ఆశ్వయుజకార్తికమాసములు. { సంచిక ౪.

ఆంధ్రీ-తద్విశిష్టత.

—(మహాకవి కాశీభట్ట కృష్ణరాయశాస్త్రిగారు, సాలూరు)—

ఆంధ్రీతద్విశిష్టతాప్రతిపాదనాకార్య మాంధ్రునకు జన్మసాఫల్యమును సహజధర్మమును నైనను నాంధ్రీతరుఁ డన్న యాంధ్రీతద్విశిష్టత శ్రావ్యతర మనియు నత్యంతవిశ్వాసపాత్ర మగు ననియు ననుట ప్రమాప్రబోధికులకుఁ బరమహర్షకారణ మైనను దత్ప్రమాతీతాత్మానుభవైకరంజితాంతరంగాంధ్రజన మండలమున కఖండానందసముత్పాదక మగువిషయ మాంధ్రముఖప్రణుతాంధ్రీతద్విశిష్టతానువాదకకార్య మగునను పటుమతిఁ బలుకు నన్ను మన్నింపరే నిలింపవాణీనితాంతి కాంత త్రిలింగవాణీమనోనాథులారా ?

ఆంధ్రు లనియు నంధ్రు లనియుఁ బిలువఁబడు నీయాంధ్రులవాణియే యాంధ్రి యగును. ఇది యత్యంతప్రాచీన మగుభాష యని యైతరేయశ్రుతిముఖమున నెఱుంగుదుము. అత్యంతశ్రావ్య మని "తెలుఁగులెస్స" యనుకృష్ణరాయోక్తియు "Telugu is the Italian of the east" "ఆంధ్రి ప్రాచ్యేటలీభాష యనఁగఁ జెల్లు" అను పాశ్చాత్యపండితుని (C. P. Brown) వాక్యము వలనను సుదృఢముగ ననఁగలము. మధురాతిమధుర మాంధ్ర మని యాంధ్రానుభూతియయ్యు నాంధ్రవాఙ్మయము నన్నయపూర్వ మగునది లభింపదే యని మాత్రము వాఙ్మయప్రాచీనత్వస్థాపనాభిలాషులకుఁ గొంత తద్విషయమున విషాద ముండకపోదు. అయినను నన్నయపూర్వమున నేరూపముననో వాఙ్మ

యముండెనని వాఙ్మయవికాసక్రమశాస్త్రజ్ఞు లందఱు అంగీకరింతురు. వాఙ్మయాలాభమును నెపముగఁ గొని తమిళ మాకాశమున కాదినే సృష్టింపఁబడెననియుఁ దజ్జన్య మాంధ్రం బనియు ననుట యనుచితము. ద్రావిడశబ్ద మార్యవాఙ్మయమునఁ బ్రాచీనప్రయోగము లభింపదు. ప్రపంచమున నెందును వాఙ్మయము లేని యాయతిదురూహకాలమునఁ బావనవేదవాఙ్మయ ముదయించెను. ఆ యాదివేద మగు ‘ఋగ్వేద’మున “ఆంధ్ర” స్మృతి గలదు. ఆంధ్ర మతిప్రాచీనము నతిమధురము ననువాదము సుస్థిరము.

ఆర్యసంప్రదాయ మాంధ్రులకుఁ బిత్రుపైతామహక్రమాగతము. ద్రావిడసంప్రదాయ మాగంతుకము మాధ్యమికమును నగును. ఆంధ్రులు పంచద్రావిడులలోనివా రని యనుటయుఁ గాలానుగుణ్యముగఁ దాత్కాలికముగ ననుటయే యగును. పూర్వవాఙ్మయమున లభింపదు. ఇఁతకును నన్నయ్యభట్టారకుఁడే తనభారతమున నొకచో ద్రావిడులను స్వేతరులనుగఁ బేర్కొని గ్రహించుటవలన నన్నయ్యనాఁటికి నాంధ్రులు తాము ద్రావిడుల మని యనుకొనలేదని స్పష్టముగఁ జెప్పవచ్చును.

మ. ద్రవిళాభీరతురుష్కబర్బరపుళిందవ్యాప్తిదుష్టంబునై యవనీభాగము
పాడగున్ ... ...(ఇత్యాది)

దక్షిణాపథమువా రగుదురా యన్న నగుదు రనియే ప్రత్యుత్తర మిచ్చితీఱవలయును. అగుచో దాక్షిణాత్యు లనియు వారు ద్రావిడవాచ్యు లనియు నట్లగుట నాంధ్రులు ద్రావిడు లనియుఁ దర్కించుట నిష్ప్రయోజనము. సంప్రదాయముగ నఱవమువారు ద్రావిడు లని పిలువఁబడుచుండుటచేత నే యాంధ్రదేశమున స్థిరపడియుఁ గొందఱు ద్రావిడుల మని యనుకొనుచున్నారు. అట్లే వ్యవహరింపఁబడుచున్నారు. ఇఁక నాంధ్రు లట్టివా రన్యదేశములయం దాంధ్రు లనియుఁ దెలుంగు లనియు వ్యవహరింపఁబడుచున్నవా రగుటనాంధ్రులు ద్రావిడులు గారు.

ఆంధ్రు లనార్యులా:—దస్యుగణపతితు లగుటనాంధ్రులు దస్యులు ననార్యులు నని యనుటయు నబాధితము గాదు. శప్తార్యులు విశ్వామిత్రపుత్రులు దస్యుజాతివా రనుట యనన్వితవాక్యము. మఱియు నైతరేయబ్రాహ్మణ మైతిహాసికబుద్ధితో నర్థవాదమర్యాదతో నన్నది కాని సిద్ధాంతవాక్యముగఁ బలుకమి నాశ్రుతి యాంధ్రప్రాచీనత్వమాత్రోపయోగి యని గ్రహించుటయె

సముచితవాదసరణి యందును. మనుస్మృతి మున్నగువానిలోఁ గల వాక్యములు సమన్వయముచేసికొన్నఁ బూర్వోత్తరవిరోధము లుండవు. ఆమనుస్మృతిశ్లోకమును దదనువాదకశ్లోకములను బ్రక్షిప్తములుఁ బ్రమత్తములు నని యన్యవ్యాఖ్యాతలే యభిప్రాయపడిరి. మఱియుఁ గొన్నింట నాశ్లోకములే లేవు. అట్లగుటచే నాంధ్రులు దస్యులు గారు. పురాణములలో నాంధ్రచాణూరాదులు రక్షసులు గలరు. వారు తాత్కాలికాసురవాచ్యులని నాసమాధానము. శ్రీకృష్ణునితల్లి యార్యజాతయై మేనమామ కంసుఁ డసురుఁ గాలేదా ఇట్టివే పౌరాణికములు. వేదములలో నొకచోటఁ గృష్ణుఁడు దస్యుఁడని యున్నది. కాని శ్రుతిస్మృతిపురాణేతిహాసాదుల నన్నింట నాంధ్రప్రశంస గలదు. ఖాండాంతరులు వర్ణించిరి. అట్లగుట సంప్రదాయసిద్ధముగ నాంధ్రత్వ మవిచ్ఛిన్నముగ నాఁటినుండి నేఁటిదాఁక నాఁటఁ దామరతంపరై పెంపుగాంచుచున్న దన్నఁ గాదనువా రుండరు. అయినను "But the Andhra Kings and the Andhra tribes have disappeared without any trace from the second century" శ్రీనివాసయ్యంగా రనువారు "Indian Antiquary" అనుపత్రికలో వ్రాసిరి. ఈవ్రాత సాహసము. ఏదో శాసనమునఁ గానరాదను నెపమున విమర్శకులు వేగపడుట తగవే? అట్లే యగుచో దేశగానము (Notional Anthem) న రవీంద్రకవీంద్రులు మన "ఆంధ్ర" శబ్దమును జేర్పలేదు, కాన, మన మున్నను లేనివారమే యగుదుమా! వాదమర్యాద యాక్షేపించున్న నేది యేమిగాదు. అది యట్లుండనిండు. వాఙ్మయాధారమున నాంధ్రులు ప్రాచీనులు నార్యులనియే సుదృఢముగ నిర్ణయమగును.

ఇఁక మఱొక్క రెత్తువెత్తుగఁ బన్నుదురు. శబరపుళిందాది సాహచర్యమున నాంధ్రశబ్దమును స్థానపరీక్షఁ బట్టి శబరాదితుల్యదస్యువాచక మని యందురు. కాని యందలిశాబ్దనియతి నరయరు. అల్పాచ్ఛత్వమున దాక్షిణాత్యజనకథనానుక్రమమున నాంధ్ర మని వాడి రనుట మఱతురు. ఆచారవ్యవహారము లనార్యములు గావని యెట్టివాఁడు నెఱుంగును. ఆంధ్రుల యాచారములు యథార్థము లైనట్లే యితరభాగములవారి యాచారములును గావని చెప్ప సాహస మని యనుకొన రని యనుకొందును. విశ్వగుణాదర్శాదులలో ననేకులు గర్హింపఁబడలేదా; ప్రాచ్యశాస్త్రపద్ధతి నెంత నిరసించినను నాంధ్రు లార్యేతరు లనువాద మణుమాత్రమును నిల్వదు. కావునఁ బాశ్చాత్యులపద్ధతి నవలంబింతురు. అగుఁగాక.

కాపాలికనిర్ణయశాస్త్రము:—వీరిసిద్ధాంతములు విభిన్నము లై సర్వసామాన్యాంగీకృతములు గానివై యున్న ట్లాశాస్త్రమును గూలంకషముగ నరయుచో నెఱుఁగఁదగును శాస్త్రజ్ఞాభిప్రాయదార్ఢ్యము మన్నింట నట్టిదే కానిండు. అయినను విమర్శింతము. "The Aryan type......is marked by a relatively long (Dolichociphelic) head a straight finely cut nose (Leptorrhine) a long symmetrically narrow face, well developed regular features and a high facial angle"— Haddon-Study of Man—

ఇట్లు తద్దేశాధారముగ సిద్ధాంతాభాసములను వ్రాయుచుండుట పరిపాటి యయ్యెను. అట్లగుచో "ధ్వస్తాంత మిదగ్ంశరీర" మ్మను ధర్మముగల యూర్యుల కపాలాద్యంగోపాంగములు పరీక్షకు లభింపవు కావున నీశాస్త్రము గగనహర్మ్య మని సమాధాన మియ్యరాదా ?

అన్నిదేశములలో జాతినిర్ణాయకసూత్రము లేవి పాటించిరో వానిని మనదేశమున వినియోగించుచో ఫలిత మేమగునో చూతము గాక. అంతకు నీసిద్ధాంతములను సందిగ్ధాసందిగ్ధములుగ గ్రహించుటయే తగవు. "The general conclusion seems to be that in Europe the influence of race is to a great extent observed by other factors... ..

Indian Empire—Ethnology and caste.

ఇతరవిషయసమన్వయము గావలయు నని పాశ్చాత్యులే సమ్మతించిరి. ఇఁక మనయూర్యు లీకపాలాద్యంగపరీక్ష జాతినిర్ణాయక మనక భావిభూతినిరూపక మనియు నది సాముద్రికశాస్త్ర మనియుఁ జెప్పిరి.

శ్లో॥ ఉన్నతనాసః సుభగః గజనాస స్స్యా త్సుఖీ... ...

మస్తక మిభకుంభనిభం భూమిభుజామ్......ఇత్యాది సాముద్రికశాస్త్రోక్తులరయఁ గపాలజ్ఞులని యుదే యేమో యనుకొనఁగూడదా ? ఆంగ్లులును నీయూర్యమార్గమును ద్రొక్కిరి. 'A round head invariably denotes a slow thinker' అని యనిరి. కావునఁ గాపాలికులుఁ దదంతఃపాతులు నన్నవానిఁ బట్టి యూంధ్రులు దస్యుల నియో ద్రావిడు లనియో నిశ్చయింప నలవిగాదు. మఱియు ద్రావిడ మేది యని చెప్పుట కష్టతర మనియుఁ గొందఱందురు. A more intricate Problem, however, is the settlement of the so called Dravidian question."—B. S. Guha-Ph. D., గా రనిరి.

సంఘము:—ఆర్యసంఘము నార్యమతమే యాంధ్రులది యగుటను నయ్యె ఋషులగోత్రములవారగుటను నాంధ్రు లార్యులే. వేదములు శాఖలు నన్నియును యథార్యము లగుట నాంధ్రు లార్యులే యగుదురు.

భాషాశాస్త్రము:—అన్నియును విక్షిప్తము లగుట విశ్లేషములాగు భాషాశాస్త్రమునుబట్టి యాంధ్రులు ద్రావిడు లని నిర్ణయించి యాంగ్లజనుల నందఱ నించుమించు తనవలెఁ జక్కించుకొన్న 'కాల్డువెల్లు' పండితునకు ద్రావిడు లందఱుఁ గృతజ్ఞులు కావలయును. ఈపండితుని పరిశ్రమమునకుఁ దోడు శ్రీశేషగిరిశాస్త్రిగారి కృషియు నవ్వల నందఱకష్టమును నేకమై ద్రావిడవంశ మని యొకబలవద్వ్యాప్తిస్థాణార్థము సిద్ధమయ్యెను. భాషావిషయ పరిశోధనములు జరుగకున్నను "కాల్డువెల్లు" గారి యడుగులజాడల నందఱేఁగుచున్నారు. సందేహించినవారిని శుద్ధచ్ఛాందసు లనుచున్నారు.

పాశ్చాత్యులు "ఫైలోలజీ" యనునదియే ప్రాచ్యులశిక్షాశాస్త్ర మని యెఱుంగవలయును. ద్రావిడభాషావర్గ మని యాంధ్రము ననుటకుఁ జూపిన హేతువు లెల్లను ఖండించుచుఁ దెలుపఁదలఁచిన నొకమహాగ్రంథ మగును, గావున, సంగ్రహించి తెలిపెదను. పదములు, పదార్థములు, సంఘటన, వ్యాకరణపద్ధతి, విభక్తి, తదర్థానుబంధక్రమము మున్నగునవి సదృశము లయి సన్నిహితము లయి యుండుటచే నీయాంధ్రము ద్రావిడవర్గమునకుఁ జెందిన దని యనవలసివచ్చును. ద్రావిడవర్గ మని పేరు పెట్టుటకంటె నాయభిప్రాయమున నాంధ్రవర్గ మని పేరు పెట్టుట యుచితతర మని యందును. వింధ్యకు దక్షిణమున నున్నవర్గ మంతయు నాంధ్రవర్గ మనియే పిలువవలయును. అట్లే వైదికశ్రుతి గలదు. పురాణములయందును నాంధ్రదేశము నిషేధింపఁబడ లేదు. ఇంతయేల? ఆర్యభాషాతదుచ్చారణసామగ్రీ సాదృశ్యము వైదికమున లౌకికమునను యథాశిక్షితముగ నాంధ్రమునఁ దక్క మఱి యేయితరదాక్షిణాత్యభాషలయందును లేదు. "అ" వర్ణమును 'ఒ' వర్ణముగఁ గొంద ఱుచ్చరింతురు. కొందఱేమో యూఁత నుచ్చరింతురు. 'ఋ' 'ౠ' వర్ణంబుల గతి యెట్లయ్యెనో విజ్ఞు లెఱుంగుదురు. క, చ, ట, త, ప, వర్గంబులను గో, చో, టో, తో, పో, వర్గంబులుగను మఱికొందఱు క జ చ ఝ లు గను గొంద ఱూఁతలు విసరులతోడను బలుకఁ దెలుఁగునుడికారముల పొందికకు మెచ్చుకొనితీరవలయునుగదా! అఱవలకు సరళములే లేవు. వర్ణోచ్చారణమున నాం

భ్రమలమార్గము యథార్థ్యమనరా? అక్షరాకృతులును నార్యసమ్మతము లగు నను
ట కుదాహరణముగ రెండుమూఁడక్షరములఁ జూపుదును. అకారము శేష
శాయి విష్ణువు. ఆకృతియు నర్థము నట్లే యగును. "ఇ" బ్రహ్మాకృతి. ఆకార
మూర్తజాతాకృతి నొందినది. దానికది యర్థ మగుటయే ప్రమాణము. ఉకార
మీశ్వరాకృతి. దక్షిణామూర్తియు శిరమున గంగయు నున్నయాకృతి. 'క'
కాముని యాకృతి. ఆతనియాకృతి ప్రతీకలక్ష్య మగుట నెక్కిడిన ధనువునాకృతి
'క' వర్ణమని గ్రహింపుఁడు. ఇట్లే సర్వవర్ణములకు నార్యసంప్రదాయార్థ
ములు గలవు. నాయాక్షరికోపన్యాస మను గ్రంథ మరయుఁడు. అందు విపు
లముగ నీయంశము వ్రాయఁబడెను. మంత్రశాస్త్రములో నున్నట్లే యక్షర
క్రమము గలదు.

పదములు:—హలంతముగ నుచ్చరించుట యస్వాభావికము. ఆంధ్ర
మున కాకపటపద్ధతి లేదు. పద మనుటకు మాటయని యాంధ్రమునఁ గలదు.
పద మనునప్పుడు బ్రహ్మాండమైనంత శాస్త్రచర్చ గలదు. సుబంతమా తిఙంతమా
తదుభయమా శక్తమా యని యనేక ప్రకారముల వివదింపవలసి వచ్చును,
కాని, "మాట" యనునప్పు డేదిక్కును లేక పదమునకుఁ గలయఖిలచ్ఛాయ
లును మాటయందుఁ గలవు. మాట యనఁగా వాక్య మనియు నర్థ మగును.
పదమునకును నట్టియర్థమే వ్యాకరణపారీణులు చెప్పఁదొడంగిరి అట్టిమాటలు
హలంతము లగుట యస్వాభావిక మని హల్లులు సాచ్చములుగ నుచ్చరింపవ
లసిన సంప్రదాయమే నొక్కిచెప్పును. మఱియు నుచ్చరించువాఁడును గడుఁగష్ట
మనియే యొప్పుకొనును. ఇంతకును నాంధ్రమున మాధుర్యము గల దనుట
కీయజంతత్వమే ప్రధానాంగము. పూర్వము భాషాసంప్రదాయ మజంతవంతమై
యఖిల ప్రపంచమున నుండెనేమో యని యేకాక్షరకోశపరిశీలనమున స్ఫురిం
పకమానదు. హల్లు హల్లుగ నున్న యేకాక్షరపద మొక్కటేని లేమి కేమి కా
రణము కల్పింతుమో? కావుననే వైదికమునను లౌకికమునను గల హలంతపదముల
నుచ్చరించునప్పు డుచ్చారణమాత్రప్రయుక్తాలంబస్వరములను వాడుట కలదని
యొప్పుకొని తీఱవలయును గదా!

ఇట్టిపదముల యుచ్చరితరూపము సంప్రదాయవేద్య మనియే వేదజ్ఞన
మతము. కాని వేదమునందే యాస్వరప్రాధాన్య మనియు లౌకికమున కక్కఱలే
దనియు ననుచున్నారు. అట్లన్నను దత్త్వపరిశోధనమువలన లోకమునను స్వర

ప్రాధాన్యమున్నదని యెఱుంగుదురు. ఆలంకారికులును శబ్దార్థనిర్ణయవృత్తులలో స్వరమునుగూడ గ్రహించిరి. కాని "కాకు" స్వర మనిరి. అయినను వ్యాకరణ మునఁ గలసమానధాత్వాదిస్వరములు లోకమున నెట్లు చచ్చును; కావునలోక మునకు స్వరము గలదని సమ్మతింపవలయును. ఆస్వరమాంధ్రమునఁ బ్రచురము గాఁగలదు. అంతయును సంకరమై పోవుచున్నది. అది కాలధర్మము, ఆస్వరభ్రంశ మే యపభ్రంశాదిభాషలకుమూలము. ఆంగ్రీశౌరసేన్యాదిభాషల కీస్వరవైస్వ ర్యమే మూలకారణము. ఇన్నిహేతువులఁబట్టి యాంధ్ర మార్యమనవలయును. ఆంధ్రమున "అగ్గి" అను పద మెట్లు వ్యుత్పన్న మయ్యెనో విచారింపుఁడు. "అగ్నే రంత్యహాలో లోపః। శేషస్య ద్విత్వమ్॥" అని విధించి యిది ప్రమాణ మని చూపుట తగదు. ఏల లోపించి దానికి ద్విత్వప్రాప్తి కలిగెనో విచారింపఁ దగును. ఆంధ్రోచ్చారణా సంప్రదాయము వ్యంజనమాత్రమును ద్విత్వము గా వించుట యగునుగదా ? 'అగ్న్ఇ' అను 'అగ్' అనుదాత్తమై 'ని' (న్ + ఇ) అనునది యుదాత్తమై యుచ్చరింపఁబడుటచే 'అగ్' 'అగ్గి' అని యు, 'ని' ఉదాత్తస్వరోచ్చరిత మగుట 'ని' పూర్వవర్ణవిలక్షణ స్వరవత్త్వమాత్రవ్యవధా పిత మగుట 'ని'లోని హలంశము పోయి నిలిచినపదమే 'అగ్గి' యయ్యెను. మఱికొంద ఱాయుదాత్తమును దీర్ఘస్వరభ్రాంతిచే 'అగ్గీ' యని యనిరి. వేఱొక కొందఱు 'ని' యనునంత్యమును స్మరించి పూర్వవర్ణమును గలిపి 'నిగ్' నిగ్గు, నివ్వు, నిప్పు, గ నుచ్చరించిరి. గ, వ, ల వినిమయమువలన "నివ్వు" ప, వ, ల మార్పువలన (దీప—దివ్వె, వాపి—బావి) నిప్పుగాఁ బలికిరి. నిప్పే భ్రంశమై "నెరుప్పు"గ మాఱెను. ఇట్లు స్వరవిశేషములఁ బాటించి దాఁటిం చినవా రగుట నొక్కభాషయే పెక్కురూపములఁ బొందెను. బ్రిటనింగ్లీషు, అమె రికాయింగ్లీషు నన్నట్లు నిశ్చయముగ నాయాభాష లాయాదేశముల నుండుట మాఱిన యొక్కభాషయే యగును. ఆంధ్ర మనఁగ సన్నిహితదక్షిణమున స్థిరప డిన యార్యుల యార్యభాష యని యనవలయును. అట్టి లక్షితరములు గొన్ని గలవు. కావున నాంధ్ర మార్యభాష యగుచున్నది. మఱియు నీవిషయము నూతన మగుట నగ్ని నగ్గి సేసిన సు మిగిలిన పదముల కీ వ్యుత్పత్తిక్రమము పట్టునా యని శంకించి వ దమున కిప్పుడే స్వస్తి చెప్పవలదు. ఆక్రమము పట్టిన కడ నట్లును గానినాఁడు వేఱొక సనాతనాచారమును ననుబంధమై యుండునని సమాధాన మిత్తును. ఇట్లున్నఁటను నన్ని శాస్త్రములయందును గలదు.

కావునఁ గినిసి తనియకుండుఁడు. విని వివేకింపుఁడు. క్రమముగ నీస్వరవిశేషమే సాధారణముగఁ బదావయవశైథిల్యమునకుఁ గారణ మని యెఱుఁగవలసిన లెండు. ప్రకృత ప్రసక్త ప్రకరణానురోధముగఁ గొంచెము తెల్పితిని. భాషాపరిణామమునకు హేతు విది యొకిం డని యనుటకుఁ దార్కాణముగఁ జూపితిని. ఇట్లేశిక్షాకర్తలును సూచించిరి. గీతియు, శీఘ్రియు, శిరఃకంపియు, లిఖితపాఠకుఁడును మున్నగు నారుపాఠకాధము లని పిలువఁబడిరి. గ్రామ్యమే గ్రాంథికమైనట్లు, జీవుఁడే దేవుఁడైనట్లు, నీటిబొట్లే నీరధి యైనట్లు, పాఠకాధములే పాఠకమహాశయులైరి. నాఁటి వైదిక భ్రంశమే లౌకికమై నాఁటియార్యభాషాభ్రంశమే యాంధ్రమై యాంధ్ర భ్రంశమే యటవ మయ్యెను. ఆంధ్రమే యఱవమను నభిప్రాయమునను్న పరిశోధకపండితులును గొంద ఱున్నారు. స్వరవిశేష సమర్థకభాషాశాస్త్రవేత్త లాంగ్లులును గొందఱు గలరు. క్రీ. శ. 1877 లో నొకపండితుఁడిట్లే యుదాత్తాదిస్వరకారణకపదపదావయవ వ్యవస్థాపూర్వక తత్త్వశాస్త్రము నుపపాదించెను. కార్లువెర్న రను జెర్మానుపండితుఁడు. అవధానములలో జటామాలాఘనేత్యాద్యవధానములలో నుదాత్తాదిహేతుక ద్విత్వవిధానములు స్వరధర్మము లని యమ్యైశిక్షలలోఁ దత్తల్లక్షణములలోఁ గలవు. ఉదాహరణముగ నీక్రిందివచన మరయుఁడు.

వ. సంయుతోర్ధ్వే హ్రస్వపూర్వోనుస్వారః ద్విత్వ మాప్నుయాత్॥
"ఘనద'' కిగ్గంస్స్వదాసీత్, అని యుదాహరణము. ఇట్లే మనయాంధ్రమునను గూడ "హ్రస్వా త్పూర్ణోఽపి భవేత్" అని కలదు.

ఇట్టిసంప్రదాయము లనేకస్థలములయందుఁ గలవు. వానినెల్లఁ జూపనీయలఁతివ్యాసము చాలదు. దిఙ్మాత్రముగఁ జూపుటయే పరిశోధకవ్యాసకార్య మగుటఁ గొన్ని చూపితిని. పదమును దత్స్వరూపమును బరామర్శింపనార్యభాషావర్గమునకే యాంధ్రము చేరును. అయినను దేశ్యము లనునవియు నన్యదేశ్యము లనునవియుఁ బదము లన్నింట నుండును. వైయాకరణులు వైదికమునను లౌకికమునను దేశ్యములయట్టివానినే నిపాతాదులుగ వ్యవహరించిరి. ప్రాకృతములలో దేశినామము లని యున్నట్లు హేమచంద్రాదులు చూపిరి. అట్లే యార్యభాషావర్గమునకుఁ జెందిన యాంధ్రిలోఁ గూడ నట్టివిభాగము గలదు. తత్సమము, తద్భవము, దేశ్యము, (అన్యదేశ్యమును) గ్రామ్యమును నని విభాగింతుము. గ్రామ్యమనునది వ్యవహ్రియమాణాఖిలభాషలలో నట్టే భావ

ప్రకాశకశాస్త్రములలో నుండవలసి వచ్చును. అది పదధర్మము. "శపతి" పదము గమనవ్యాపారమున నొకచో వ్యవహార మున్నను గ్రామ్య మై లౌకిక భాషనుండి తొలఁగి పోయెను. 'చనిపోయెను' అనువ్యవహారము వెళ్ళిపోయెను, అనువ్యవహారమునకు సమమే యైనను గమనకర్మమున వెళ్ళిపోయెననునదియే ప్రయోగింపవలయును. సాని స్వామిని యైనను నేఁడు కులట యయ్యెను. ఇట్టివెన్నియో గలవు; విజ్ఞుల కెఱుకయే. ఇంకఁ దత్సమతద్భవములఁ బట్టి యాంధ్రి యార్యవర్గ మనియే చెప్పవలయును. దేశ్యపదజాలమును దత్సాదృశ్యమును విమర్శింపఁ గర్ణాటాదులకు సన్నిహిత మని నిర్వచింతురు. కాదనలేము. కాని యేకదేశసామ్యమునుబట్టి సర్వదేశము తదనుబంధ మని యనుట న్యాయమా? కాదనియే భాషాశాస్త్రజ్ఞు లందురు. అట్లని తదధిక సంబంధము భాషావిస్తరణవిధానసాదృశ్య మనియు వ్యాకరణసంబంధ మనియు నిర్వచించిరి. అనేకశబ్దశాస్త్రజ్ఞు లీవ్యాకరణసంబంధము భాషావర్గీకరణమునకు బలవత్తమ మని సమ్మతించిరి. అట్లగుట నాంధ్రమునఁ గలవ్యాకరణసంబంధము ద్రావిడ మగుటను నాంధ్రము ద్రావిడ మని చెప్పుదురు. ఆనామకరణము మార్చుట తప్పయని నాయభిప్రాయము. ఆంధ్రభాషావర్గ మని యనుచోఁ గతిపయపదసాదృశ్యఫలము సార్థక మగును. అయినను దత్తదేశ్యనామముల మూలరూపములఁ గొంత తడవి చూతము.

తమిళము.	తెలుఁగు.	గీర్వాణము.
తలై	తల	ధ్ర, ధర, మూర్ధ
కణ్	కన్ను	అక్షిణీ, (అక్షి)
మూక్కు	ముక్కు	ముఖ.
కై, శేయ్	కై, చేయి	కృ- కర, చాయత్-
మిడటు	మెడ	మేదస్సు
నెయ్తూర్	నెత్తురు	న్యస్రమ్
అమ్మాళ్	అమ్మ	అంబా
అయ్యర్	అయ్య	ఆర్యః
అణ్ణాన్	అన్న	అగ్రణీః, అగ్రః
తంబి	తమ్ముఁడు	తక్మ
మామన్	మామ	మహామహః

ఊర్	ఊరు	పూర్
ఇల్	ఇల్లు	ఇలా
నిలం	నేల	నిర్‌ఋతిః
పూ	పూ	పుష్పమ్
మరుందు	మందు(మ్రానుది)	వాత్క్షకమ్
మగళ్	మగువ	మంగళా
తెరివై	తెఱవ	స్త్రీః
చుట్రం	చుట్టము	శ్రితః, శ్రితమ్
ఇరండు	రెండు	ఋతుః
మూన్రు	మూఁడు	మూర్తిః
నాన్గు, నాల్	నాలుగు	నానా
ఐన్దు	అయిదు	హస్తమ్
ఆఱు	ఆఱు	షట్, (అట్,)
ఏళు	ఏడు	సప్త, హేళిః.

ఇట్లనేకము లగుపదములు ద్రవిడమునను నాంధ్రమునను సమాన వర్ణకము లగునవి కలవు. కావున నాంధ్రము ద్రవిడమునుండి వ్యుత్పన్నమైన దని యందురు. కాదు సోదరీభాష యని యందురు.

మాతయా? సోదరియా?— మాత యన్నవాద మపాస్త మయినది, కావునఁ, బ్రత్యేకముగ నిర్వ్యూఢావాదము భాద్యభాదన మని విడిచి సోదరి యన్న దాని వాదమును గ్రహింతము. అజ్ఞాత మగు నొకమూలభాషనుండి ద్రావిడభాష లనఁబడునవి వచ్చి యుండవచ్చు నని యు నాఘూలవాణియే ద్రావిడమాత యని యు నించుమిం చాంగ్లులు తెచ్చిపెట్టిన యార్యభాషా మాతవ టి దానిని బ్రతిష్ఠించి పుష్పాంజలు లిచ్చువాదము సేయుదురు. కాని యాంధ్ర భాష యట్టిది కాదు. వైదికభాష యెట్టిదో యాంధ్రభాష యట్టిది. అట్లగుటచేఁ గర్ణాటాదిభాషలకుఁ దల్లి యాంధ్ర మగుచున్నది. క్రమమును జన్యజనకభావోపపత్తికముగనే యున్నది. కనుక యాంధ్ర మనఁగ నార్యమును నజ్ఞాతమును గలిసి యైన దని యుఁ దమిళ మనఁగ నాంధ్రము ను జ్ఞాతమును గలిసి యైన దనియు నర్థ మగును. వ్యక్తియు దేశమును గలిసి యొక భాష యగును. మఱియు భాషాప్రాచీనత్వమును నిర్ణయించుట కత్యంతావశ్యక

నిరాతంకనిశ్చయోపాయము తదుచ్చారణక్రమ మగుటను నుచ్చారణమున హల్లాత్రాంతత్వము ప్రారంభ భాషితములకుఁ బ్రాచీనభావము నుండుట యుస్వా భావికము ననుభవదూరము నగుటచే నాంధ్ర మజంతపద క్రమవిన్యాసము గలదగుటఁ బ్రాచీనతమ మని నొక్కి చెప్పవచ్చును. అట్టి యాంధ్రమే ద్రావిడా దికి మాదిమాత.

క్రియాపదముల స్వరూప మరయ నీద్రావిడసంప్రదాయము పునరుద్ధ రింపఁబడు నని యుందురు. అదియును సుదృఢోపాయము గాదు.

తమిళము.	తెలుఁగు.	గీర్వాణము.
పో	పో	ప్రవతే- ప్లవతే
ఎయ్దు	ఎయ్దు	ఇయాత్
అడంగు	అడంగు	అధోగ
అడర్	అడరు	అటతి
తిన్	తిను	సినమ్
ఎదిర్	ఎదురు	వృత్ర
తొడర్	తొడరు	తోదః-సంసారారంభః
పెరుగు	పెరుగు	వర్ధతే.

ఇట్టి వనేకము లగుక్రియాపదములు వైదికము లయి యున్నవి. తమి ళము ను దెలుఁగు ను నేపదముల సమానముగ నున్నదో యాపదములనే గ్రహించి గీర్వాణరూపములఁ జూపితిని, మఱియు ననేకము లగుప్రాచీనరూప ములే యచ్చ తెనుఁగులును వాడుకలో నున్నపదములును నగుచున్నవి. "బీసు, బీసః, కప్, చెప్పు, చావు, చ్యావ, శావ, పేశః, పసిడి, వాణః, మాట, మాయు, వాయి, నాళి, నుడి, నుతి, స్వన, అను, వల్గు, అగ్గు, రి, రేఁచు, రక్షస్సు, వృజ్-విడుచు, రుట్, రోయు, రోఁత, యాఱు, దుర్వీ, నస్నీ, నసి, అఱ, వ్రా, (కాటిల్యే) బియ్యము- బ్రహ్మ, ఇ ట్లెన్నియో యుంటయే కాక యాంధ్రంబున సముచ్చయముగ నుపయోగించు "ఉన్" పదము వేదములోని "ఉ" పదము, "కమమిద్వితిచత్వారః (నిరుక్త) కమ్-కన్, మొదలగునవి కలవు. అధికము త్రిలింగరంగమునఁ జూడఁదగును. క్రియానిష్పత్తివిషయ మున ద్రావిడమార్గమూర్గ మనుచున్నారు. అదియును వైదికమయి యున్నది. సంస్కృతములోని శతృప్రత్యయ మగు "త్" అనుదానికి "ఉ" చేరి, తు L డు

అగుచున్నది. భూ-ఊన్, త్ + ఉ, ఉంకు, ఊ-అ, ఓ-అ (అవు-అగు) భవ్-ఇట్లు రూపనిష్పత్తి యగుచున్నది. ఈనిష్పత్తియే, విభక్తిసర్వస్థలమునఁ బట్టును. రాముఁడు, అనుదానిఁ దీసికొని చూతము.

రామ-ల్ + ఉ, రామ్ అయి ఉండువాఁడు రాముఁడు-రాముండు, రాముణ్డు, అనురూపము లేర్పడినవి. "వాఁడు, వార్, తద్వాన్, అనురూపమే. వాఁడు" ఆంధ్రమున మతుబర్థమై యున్నది. ధనవాన్, ధనమువాఁడు, ఇత్యాదులు. ఒకప్పుడీవిషయమునే హిందూపత్త్రికలో శ్రీ, స్వామినాథ అయ్యరుగారు ప్రసంగించిరి. "All the pronouns in Dravidian languages have their source in Indo-Germanic languages". "న్తు" రూపమే "ండు" గ మారె నని శ్రీ జయంతి రామయ్యపంతులుగారి వాదము. శాసనలేఖకుల వైషమ్యమని నాసమాధానము. మఱియు వైదికభాషలోఁ బ్రథమాప్రత్యయ "ముస్" అనునదియు 'రామ్-అస్-భువి-' అనునదియే యగుచున్నది.

పదము లన్నియు నొక్కరీతి నుదయింపవు. ననేకవిధములఁ దచ్చరిత్రముల నరయవలయును. ధాతురూపకదభాష మొకటి దగుటను ధాతువు ద్రావిడసాధారణ మగుటను గ్రియాసిద్ధిలో ద్రావిడవాదసిద్ధి యున్న దని యందురు. "వచ్చు, తెచ్చు, పుచ్చు, మొదలగువానిని గ్రహించి "మెఱమెచ్చు" ను బుచ్చుకొని వాదించిరి. కాని యవియు వైదికసంప్రదాయమున నున్నవి. "వ్రజ్" వచ్చు, అని యయ్యెను. అందలి రేఫమే రూపాంతరములఁ బ్రయుక్త మయ్యెను. వ్రజరూపమున "కా" కారము చేర్ప, రాక యేర్పడును. ధాతువులరూపములఁ దీసికొనక నామరూపములఁ దీసికొని నిర్వహింపవలసి యుండుటయే పరిశోధకమర్యాదయు ను దత్త్వభావము ను నగును. Grammatical roots were derived from words. (Truths of Languag_e). కావున, వచ్చు, 'రాక' కు సంబంధించినది. తెచ్చుట, అనియే నిలుచును. కాని కృత్తు రాదయ్యెను. కృదభావమునఁ దుమర్థమును గైకొనవలయును. తే, తేరన్, అగును. "పుచ్చు" నామార్థము ధాత్వర్థభిన్నము కానశబ్దాంతరమే పుచ్చ వచ్చితి ననున ట్లుండదు. కాని ప్రయోగము లున్నవి. కావున "పుచ్చవలయు" నను రూపములోఁ గూడ "పుచ్చు"గలుగుట నదియే ధాతువుగ గ్రహింపవలయును. ఇట్టివి రెండు క్రియలరూప మని గ్రహింపవలయును. పోవు + ఇంచు=పుచ్చు అయ్యెను. మెచ్చు-మెప్పు, నకు సంబంధించినయవి. కావున వీనిమూలరూప

ముల గ్రహింప నిట్లగును. వచ్చు-వ, తెచ్చు-తేవ్, మెచ్చు-మేప్, వ-వ్రజ్ వజ్, రాక, (రాగః- అయినట్లు) తేవ్- తేవృ (దేవనే) మేప్- మేపృ-గతౌ) ఈ మొదలగునాధారములు గలవు. ఇఁక "కు, గు, చు, జు, ప్రభృతిప్రత్యయ ము లెట్లు వచ్చిన వను శంక మనకు లేదు. కాని ప్రత్యయములు పూర్వము పదములే యనుట సర్వశాస్త్రజ్ఞజనాంగీకృత మగుట నద్యోధాతువుల యంత్యవర్ణములఁ బరీక్షించుట కంటెఁ గాలార్థప్రత్యాయకవర్ణకములఁ బరిశోధింపవలయును. వచ్చు+చున్నాఁడు, మొదలగురూపములు చూతము. వచ్చు-చ్, ఉన్న+వాఁడు, "చ్" కారము వర్తమాన మగుచున్నది, వైదికమునఁ గూడ "త్, తి" లు తదర్థము లగుచున్నవి.

'వచ్చెను- వస్తివి- వచ్చిరి. వచ్చేరు- వచ్చేను- మొద లగునవి చూడ "వచ్చెను, వచ్చేను" లోనున్న "ను, డు" లును, వచ్చింది, వచ్చేయి, లో, ది, యి, నామసంగ్రహము లగు నని బోధ మగుచు. నీ వేరు, వాఁడేను, ఇత్యాదులయందలి యవధారణార్థద్యోతక మగు, "ఎను" వంటిదే భూతమునఁ బ్రయుక్త మయ్యెను. అట్టియవధారణము వైదికమున, "ఇత్" ప్రత్యయమగును- వచ్+ఇత్ = వచ్+చ్+ఇత్- వచ్చిత్ వచ్చి- నిలిచెను, తరువాత నూతగఁ "ఎన్" వచ్చి వచ్చెన్, అని యయ్యెను. ఇట్టియూఁతలు చేర్పఁబడు నప్పుడు లింగభేద ముండదు. కొన్నింటికి వచనభేదము ను నుండదు. ఇట్లే క్రియాపదము లరయనరయ నత్యంతప్రాచీనవైదికవాఙ్మయమునకు నాంధ్రము నకును బరిణామ సంబంధ మున్నట్లు తోఁచుటచేఁ బ్రాకృతములును వేదభాషాసంప్రదాయములు ను నెఱిఁగిన యాంధ్రీరూపాల స్వరూపము తెల్ల మగు నని యందును. వైదికమునం గాలవ్యత్యాసము విభక్తివ్యత్యాసము లెట్లున్నవో యాంధ్రమునను నట్లేయున్నవి. విశేషణవిశేష్యరూపసంబంధము స్థలవిశేషమును బట్టి యగుననుట యన్ని భాషలకును వర్తించును. పదశక్తివాదములో దిగవలసి వచ్చును.

ఇఁక వ్యాకరణరచనాసంప్రదాయము ను విశేషముగ వైదికమర్యాదనే యున్నది. ద్రావిడభాషలలోఁ గ్రియాపదము లక్కఱ లేకయే వాక్యము లుండు నని యు నార్యభాషలలోఁ గ్రియ యుండి తీఱవలయు నని యు నని యీవిశేషలక్షణ మార్యద్రావిడబంధమోక్షణ మనుచున్నారు. కాని కొన్ని క్రియాపదము లుండనక్కఱలేకయే వాక్యము లుండవచ్చు నని వైయాకరణసమ

యము. ఆంగ్లులును నట్లే తర్కించి "Logical verb is not a grammatical verb" అని యనిరి.

ఛందోవిషయమునను ద్విపద భేదమునఁ గలదు, తెనుఁగునను గలదు ఇట్లనేకవిషయములయం దార్యసంప్రదాయమైన యాంధ్రి యత్యంతము నాద్య మగుటను వర్గీకరణమున నాంధ్రవర్గ మని యనుటయే శాస్త్రమర్యాద యగుటను నాంధ్రీగద్విశిష్టత యిట్టిదని చెప్పి యర్థవాదముగ నాంధ్ర మాంద్రుఁ దభ్యసించకున్న నధోగతి నొందు నని యుఁ దెలిపి మధురమధురమహితాంధ్రీకరకంకణాదిక్వణితమునూతనకాంచీణానాదవినోదగానప్రమోదభరహృదయంబున నిదె మకుటశకుఁ గ్రైసింకిచి వేఁడికోలుగ నానుకు లడరుతమని దీవెన లిడ నెడ నెడఁ దడఁబడని యెడఁ దనసిపసంపుల నందు, ననంకుపమై మేకొనరే నామాట నరే వినరే యనుచు నిదేజోహారు.

రెండు కాకతీయ శాసనములు.

ఈ వ్యాసమున కనుబంధముగా ముద్రింపఁబడు రెండు శాసనములలో నొకటి పశ్చిమగోదావరి మండలములోని తణుకు తాలూకా, జుత్తిగ గ్రామమందు శ్రీ సోమేశ్వరాలయములో నొక రాతిస్తంభము మీఁదఁ జెక్కఁబడియున్నది. ఈ సోమేశ్వరవిగ్రహము వాసుకిరవులచేఁ బ్రతిష్ఠింపఁబడుటచే దేవునకు వాసుకిరవిసోమేశ్వరుఁ డను నామము కొన్ని శాసనములం దగపడుచున్నది. రెండవశాసనము నైజాము దేశమందు, ఒరంగలుమండలము, భువనగిరి తాలూకాలో, కొలనుపాక గ్రామమందు శ్రీ సోమేశ్వరాలయములో నొక రాతిస్తంభముమీఁదఁ జెక్కఁబడియున్నది.

శాసనప్రతిబింబములను బట్టి పాఠము నిర్ణయించుట యైనది.

మొదటిశాసనములో-కాకతీయగణపతిదేవునకు రుద్రమమహాదేవి యను కూఁతు రుండినట్లును, ఆమెను, చాళుక్యవంశస్థుఁ డగువీరభద్రేశ్వరుఁడు వివాహమయి "ధాత్రీభారధురంధరుఁ" డయినట్లును, అతనిమంత్రి విష్ణు వనుపేరు గలవాఁడు తల్లాంబ యను తనతల్లికి సుకృత మగునట్లు ౧౧౬౧ వ శకాబ్దమునందు శ్రీ సోమేశ్వరస్వామి కఖండవర్తిదీప మొకటి సమర్పించినట్లు నున్నది. వీరభద్రేశ్వరుఁడు "ధాత్రీభారధురంధరుఁ" డనుటవలన మామగా రయిన గణపతిదేవునిచేఁ గొంతదేశమునకు బరిపాలకుఁడుగా నియమింపఁబడిన ట్లూహింపవలసియున్నది.

రెండవశాసనములో, కాకతీయరాజవంశవర్ణనము పిదప గణపతిదేవునకు రుద్రమదేవి యనుకూఁతురు పుట్టినట్లును, ఆమెను, చాళుక్యవంశజుఁ డగువీరభద్రుఁడు పెండ్లియాడినట్లును, లక్ష్మాంబామహాదేవులకొడుకగు ఇందుశేఖరుని "లెంక" యయినిపోతినాయకుఁడు కొల్లిపాకలో కాలువ యొకటి త్రవ్వించినట్లు నున్నది. శాసనమధ్యభాగములోఁ గొంత గ్రంథపాత ముండుటచేత, ఇందుశేఖరవీరభద్రులకుఁ గలసంబంధము తెలియరాకున్నది.

రెండుశాసనములందును గూడ రుద్రమదేవి గణపతిదేవునికిఁ గూఁతు రయినట్లును, చాళుక్యవంశజుఁ డయిన వీరభద్రుఁ డామెకు భర్త యయినట్లు నున్నది. రుద్రమదేవి గణపతిదేవునిభార్య యయినట్లు మార్కొపోలో (Marco Polo) యను ఇటలీదేశస్థుఁడు పొరపాటునఁ దొల్లి వ్రాసియుండుటచేఁ బలువు

రాగ్రాఁతనే నమ్మి యుండిరి. ఇటీవల దొరకిన ప్రమాణములవలన రుద్రమదేవి గణపతిదేవుని కూఁతురే గాని భార్య కాదని తేలినది. ఈవిషయము పరిషత్పత్త్రికయం దిదివఱలోఁ బెక్కుసారులు నిరూపింపఁబడి యున్నది- ఇప్పుడు చారిత్రకాంశవిమర్శకు లీమతమునే సిద్ధాంతముగా గ్రహించియున్నారు. కాదనువా రెక్కడనయిన నొకరిద్దఱున్నచో వారిసందేహమును బ్రస్తుతశాసనములు నివర్తింపఁజేయఁ జాలియున్నవి. ఇవి రుద్రమదేవి గణపతిదేవుని పుత్త్రిక యని చెప్పుటయే గాక యామెభర్తపేరు కూడఁ జెప్పుటచేత భిన్నాభిప్రాయమున కవకాశము లేదు.

జయంతి రామయ్య.

(క)

పశ్చిమ గోదావరీమండలములోని తణుకుతాలూకా, జుత్తిగ గ్రామములో శ్రీసోమేశ్వరాలయములో నొక స్తంభముమీఁది శాసనము. శాసనాధికారులు 1920 వ సంవత్సరములో సంపాదించిన శాసనములలో 343వది.

1 శ్రీమ (ద్భా)కతివల్లభగణపతి
2 క్షోణీశచూడామణే ర్జాతా (రా)
3 జ్యరమేవ రుద్రమమహా దేవీ (సు)
4 రూపాన్వితా తాం సౌభాగ్యబలా దు
5 దూహ్య ఓధిపతు(ల్) చాలుక్యవంశాగ్రణీః
6 ధాత్రీ భారధురంధరో విజయతే శ్రీ
7 వీరభద్రేశ్వరః। త(స్త)ంత్రీ నిజమంత్ర
8 పాటవధియా పాదా నిజస్వామినో
9 రాజద్రాజకిరీటకోటిఘటి త్తే రత్నో త్క
10 రై భూషయం ఉత్సాహేన రిపూ న్విజిత్య
11 సమరే శత్రుప్రభాభంజనో విష్ణు విష్ణు
12 రివ ప్రభుత్వజనితః శ్రీకీర్తి తేజోనిధి(ః)
13 తల్లాంబాయా స్వమాతు(రద్య)సుక్రిత...
14 ......సౌ సుపుత్రం శ్రీశాకాబ్దే శకాం
15 క(ద్విపశి)వగణితే రమ్యసౌమ్యాయనాదా
16 దీపం ప్రాదా దఖణ్డం త్రిభువనపతయే

17 దుత్తుకగ్రామధామ్నే శ్రీమత్సోమేశ్వ
18 రాయ అరుణకిరణలసత్వా(ద్వా)సుకిస్థా
19 పితాయ.

(దీనితరువాతఁ గొన్నిపంక్తులు గలవు కాని, యవి, ఖిలమై పోవుటచేఁ జదువఁదగి యుండలేదు.)

(చ)

ఒరంగల్ మండలము, భువనగిరి తాలూకా, కొలనుపాక గ్రామములో శ్రీసోమేశ్వరాలయములో నొకరాతి స్తంభముమీఁది శాసనము.

—। పశ్చిమదిశ ।—

1 శ్రీశివమస్తు॥ అవ్యా ద్వరా
2 హ స్త్వం యస్య దంష్ట్రాగ్రే జ
3 యతి క్షమా। బోధాపేతాలి
4 బృందాగ్రశ్యామశుభ్రాబ్జ
5 కోరకం॥ అవ్యాజోద్దామ
6 భూయాసం భవతు భవతా(ం)
7 భూతయే దంతివక్త్రః పార్వ్వ
8 త్యాః ప్రేమపాత్రం ప్రణతజ
9 నమనస్తోమశోవప్రదాయీ। స
10 ర్వేషా మర్ణ్ణవానాం జలమల
11 ఘుగలద్దానపాథఃప్రవాహై
12 రుద్వేలం సావశేవః కలయ
13 తి విశ్వ(లో) యస్య హస్తో విహ
14 స్తః॥ చాంద్రీ కలా దిశతు (వ) స్స
15 కలాం విభూతిం సాంద్రామ
16 లాఘుపరివాహిభి రంశుజాలైః
17 ఉజ్జీవయం త్యవిరతం భువన
18 ంసమస్తం భానోః కరైః ప్రతి
19 దినం పరివర్ధ్యమానా॥ అమ్నాయో
20 దారధామ్న స్సరసిరుహదృశ స్త

21 స్థితో నాభిపద్మే ధాతు స్త్రాతుః ప్ర
22 జానా మజనివత భుజ(జాత్) భూభు
23 జో దుర్జయాఖ్యః। వంశే తేషా
24 మభూవ న్నతులితవిభవాః
25 కాకతీయ్యా నరేంద్రాః కుర్వాణాః
26 క్షోణిరక్షాం నిజభుజపరి
27 ఘైర్జగదూ కానుభావాః॥ తద్గో
28 త్రే జని జన్మధామ మహాస శ్రా
29 య్యాస్య కీర్త్యా తిథూః కారు
30 ణ్యస్య గృహం సువేశ్మ యశసో
31 గంభీరతాయాః పదం। ఔదా
32 ర్యాస్య నికేతనం గుణమణిశ్రే
33 ణ్యాః ఖని ర్మందిరం లక్ష్మ్యా స్సచ్చ
34 రితస్య కేలిసదనం స ప్రోల
35 రాజాహ్వయః॥ తస్మాజ్జాతో

— । దక్షిణదిశ । —

36 ... ...
37 ణిపతి రతుఃదోర్దండవి
38 భవో యస్యయాం స్తస్యాపి
39 త్పాదమధత్తైరిద్వకమ్ (దః)
40 మహాదేవం దేవం యు
41 మకుటితభాలాక్షిము
42 హాసం భుజంగవ్యాసంగో
43 జ్ఝితతను మమన్యంత (యం)
44 మనుజాః॥ తత్పుత్రో
45 గణపతిదేవనామధేయ
46 స్సంజజ్ఞే జలనిధిమేఖలాం
47 భువం యః। దోస్తంభే
48 మణివలయాచకార శైలై

49 ద్దిర్గాన్వైః ఫణిపతినా కథం
50 చి దూఢాం॥ జాతా తస్య పయో
51 నిధే రివ రమా శ్రీరుద్రదేవీ
52 సుతా భాస్వద్భి ర్నృపమౌలి
53 రత్ననివహై ర్నీరాజితాంఘ్రి
54 ద్వయా॥ త్యాగేన త్రిదివద్రు
55 మా న్దశదిశః కీర్త్యా ధనా
56 నాం హ(వ?)తిం లక్ష్మ్యా కించ
57 భుజాబలేన విజయం
58 న్యక్షుప్వర్తీ వర్తతే॥ భాగ్యై
59 శ్వర్యస్య తస్యాః పతి రభవ
60 దథో వీరభద్రాభిధాన స్సౌ
61 ందర్యే ణేందు మహ్నాం
62 పతి మపి మహసా
63 మంద భాసా వితన్వ(న్) య
64 ద్దైన్యపథ్యం విదగ్ధా యమరు
65 వితరణం యాచకా
66 ఘూ య దాజ్ఞాం రాజానో య
67 త్ప్రతాపం విమతనృపత
68 యో జానతే జ్ఞాతభావాః॥ జ్యే
69 ష్ఠ శ్చాళుక్యవంశార్ణ

—। పూర్వదిశ ।—

*　　*　　*　　*　　*　　*　　*

1 రై రరినృపతితమ(స్స)ంచ (యై)
2 (రా)శుయాతం॥ లక్ష్మాంబా
3 యాం సుతో జాత శ్రీమహా
4 దేవరాజతః। నామ్నేందుశే
5 ఖరో రాజా కుమార శ్శివయో
6 రివ॥ ఇందుశేఖరనరేంద్ర

7 నందనే నందతి స్వయమ
8 శేషనందనే। జగ్ముషాం వీత
9 రణాం రణాం ముహుస్స
10 స్తుతైవ విదుషాం ద్విషా మ
11 పి॥ తెంక స్త్రహ్యాకలంకః ప్రతిన్ప
12 పతినరోజాతరాజన్యగా. కో ని
13 శ్శంక శ్శస్త్ర తేజ స్ఫురతి రణశి
14 ర స్యుద్ధతారాతి ఘోరే। య
15 స్య స్య త్రై తమత్తద్విపవిపు
16 లకరోన్నాతనిర్యాణతముక్తా
17 భీ తై జ్జాతా స్సత్కీర్తి ప్రతతివిత
18 (త)యః ప్రోల్లసంతి త్రిలోక్యాం॥
19 భువిమాచనాయకాఖ్యో
20 విదితో జనకో జనస్యపిచ
21 సాత్వాత్। గుణవిజితమహా
22 లక్ష్మీ శ్శీలవతీ భవతి మాదచీ
23 యస్య॥ వీరేందుశేఖరప దా
24 రవిందసేవకేన శ్రీపోతినాయ
25 క ఇతి ప్రథితేన తేః। మావంశ
26 వర్ధన సమాహ్వయః ప్రసు తా
27 సా కుల్యాక్షృతా త్ర రుచి(రా) కాలి
28 పాకపుర్యాం॥ అన్వయః కాకతి
29 సంతతిక్షితిభృతాం భృత్యాశ్చి
30 రా మేశ్వరా (రా?) ధకా స్సూనృతవా
31 దిన స్త్రిభువనఖ్యాతైకవీరా

(ఉత్తరదిక్కున నున్న దీని తరువాయి స్పష్టముగా లేదు, మఱికొందఱు నాయకులు సోమేశ్వరునకు భూదానము చేసినట్లు సూచనలు గలవు.)

గ్రంథస్వీకారము.

(1) తత్ప్రాసకంద రామాయణము - బాల, అయోధ్యారణ్యకాండములు:— మ॥ కొచ్చెర్లకోట వేంకటరామయ్యగారిచే రచియింపఁబడినది. బ్రహ్మశ్రీ కవిశేఖర వడ్డాది సుబ్బారాయఁడుగారిచే సరిచూడఁబడినది కవిగారు "సీతా రామాంజనేయ శ్రితజనగేయా" యను మకుటముతో సుమారు 600 కందములలో బాలకాండమును, 950 కందములలో నయోధ్యాకాండమును తత్ప్రాసయుతముగా రచియించినారు రచన నెల్లరును ముక్కుమీఁద వ్రేలు పెట్టుకొనవలసినదే. ఇక్కాలమున నిట్టినియమములతోఁ బద్యములు చెప్పువారు లేరు. నియమమునకు లోఁబడి రచియించిన యీగ్రంథములోని పద్యములు కొన్ని ధారాళముగా నుండవు. ఉండకుండుట సహజమే. ఇందుఁ గొన్నికొన్ని విషయములు, వాల్మీకిరామాయణములోనివి గావు. మోక్షగుండ రామాయణ మను హరికథనుండి చాలవఱకు గ్రహింపఁబడినవని కవిగారు తెల్పినారు.

సీతయుఁ దన బాల్యంబున, భూతేశునిచాప మీఁదఁ బుడకఁగఁ గ్రీడా
దాతయు విస్మయమందెను, సీతారామాంజనేయ శ్రితజనగేయా.
దాతను జేరియు శత్రు, వ్రాతముగని చంపనేల ప్రహరింతు నరీ
చూతువుగా కిపు డనవే, సీతారామాంజనేయ శ్రితజనగేయా.
అతివమణి భర్తయు, నా తావున నుండెనేని నపుడే నిన్నున్
వ్రేత్రుంపఁడె యనె ఖగయుతు, సీతారామాంజనేయ శ్రితజనగేయా.

గాయత్రీమహామంత్ర ప్రథమాక్షరమగు తకారము ప్రాసగాఁగొనఁబడినది యిందొకవిశేషము.

ఈగ్రంథము రాజమహేంద్రవరములోని సీతమ్మపేటనివాసులగు కవిగారియొద్ద దొరకును. బాలకాండ మొకసంపుటము. అయోధ్యారణ్యకాండము లొక సంపుటము. కాని ఒకటి క్రౌను, ఒకటి డెమ్మీ. రెండును ఒక్క రీతినే యుండవలసినవి. వెల తెల్పఁబడియుండలేదు.

ఈక్రింది గ్రంథములు మూఁడు శ్రీకాశీక్షేత్రమందలి శైవభారతభవనమునకుఁ గార్యదర్శులుగానున్న శ్రీయుత చిదిరెమఠము వీరభద్రశర్మగారిచే మాకుఁ బంపఁబడినవి. గ్రంథములు దేవనాగరలిపిలో ముద్రితములు. వీరశైవ మతమునకు సంబంధించినవి.

(1) దుర్వాదదూరీకరణము—ఇది ధార్వారుజిల్లాయందలి నాగనూరు బృహన్మఠాధ్యక్షులును, ప్రస్తుతము మైసూరునందు వెలువడు "పంచాచార్య ప్రభ" యను కర్ణాటకపత్త్రికకుఁ గార్యనిర్వాహకులు నగు పండిత శ్రీకాశీనాథ శాస్త్రి కావ్యతీర్థుల వారిచే వారు కాశీలో విద్యాభ్యాస మొనర్చుచున్నప్పుడు 1916—1917 సంవత్సరములో రచింపఁబడినది- వీరశైవమతమునకుఁ బ్రధానాంగమగు లింగధారణము వేదాగమశాస్త్రపురాణాదిసమ్మతమని నిరూపించుటయే గ్రంథముయొక్క ముఖ్యప్రయోజనము. ఉత్తరహిందూస్థానము నందున్న రాంపట్టణమందలి పరమహంసాశ్రమమునందుండు పండిత శ్రీకాలికేశ్వరదత్తశర్మగారు తాము రచియించిన "శైవబ్రాహ్మణోత్పత్తి" యను గ్రంథముయొక్క ప్రస్తావనలో లింగధారిశైవులు "అవైదికు" లని లిఖించినారఁట. ఆదుర్వాదమును దూరీకరించుటకయి శ్రీకాశీనాథశాస్త్రిగారికిని శ్రీకాలికేశ్వరదత్తశర్మగారికిని జరగిన పత్త్రవ్యవహారములే యీగ్రంథరూపమును దాల్చినవి. శ్రీకాశీనాథశాస్త్రిగారు పంపిన మొదటిలేఖకు శ్రీకాలికేశ్వరదత్తశర్మగారు కొంత సమాధానము నొసంగిరి. కాని దానిని సవిమర్శముగ ఖండించుచు శ్రీకాశీనాథశాస్త్రిగారు పంపిన ప్రతిలేఖపయి శర్మగారు పలుమాఱులు రిజస్టర్డు ఉత్తరములద్వారమున హెచ్చరింపఁబడియు మౌనము వహించినారు. అందుచే విద్వాంసు లీవాదవిషయమును విచారించి యథార్థతత్త్వమును గ్రహింతురుగాక యను తలంపుతో నీలేఖలనెల్లఁ బుస్తకరూపమునఁ బ్రకటించితి మని శ్రీకాశీనాథశాస్త్రిగారు తమవిజ్ఞప్తిలోఁ దెలియఁబఱిచిరి- గ్రంథము శ్రీకాశీనాథశాస్త్రిగారి యద్వితీయమతపరిశ్రమమునకుఁ బాండిత్యమునకు నాదర్శకముగనున్నది. "పవిత్రం తేవితతం బ్రాహ్మణస్పతే ప్రభుర్గాత్రాణి పర్యేషి విశ్వతః అతప్తతనూర్న తదామో అశ్నుతే శృతాస ఇద్వహన్త స్తత్సమాశత" ఇత్యాది శ్రుతివాక్యములఁబట్టియు, "నిధనపతయేనమః నిధనపతాంతికాయనమః ...... ఏతత్సోమస్యసూర్యస్య సర్వలింగంస్థాపయతి పాణిమంత్రం పవిత్రం" మున్నగు మహానారాయణోపనిషద్వాక్యములఁ బట్టియును, తదుపబృంహణరూపములగు ననేకపురాణాగమాది ప్రమాణములఁబట్టియు లింగధారణము వైదికమే యని, సనాతన మని, పూర్వమునీశ్వరసమాశ్రిత మనియు శ్రీశాస్త్రిగారు లెస్సగాఁ బ్రతిపాదించిరి. వీరశైవమత ప్రాచీనత నెఱుంగఁగోరువారికీ గ్రంథము చాల నుపయోగకరము. ఈలేఖ లాంధ్రభాషలోఁ బరివర్తింపఁబడినచో నాంధ్రవీరశైవులకుఁ జాల నుపయోగించును. వెల రు 0-4-0 మాత్రమే.

(౬) లింగధారణచంద్రిక—ఇదియుఁ బైదానివలెనే లింగధారణము వేదసమ్మత మనియు సనాతన మనియు నిరూపించు నత్యుత్తమమయిన ప్రాచీన గ్రంథము. ఇది శ్రీనందికేశ్వర విరచితము. ఈనందికేశ్వరశివాచార్యుఁ డెప్పటివాఁడో తెలియదు. ఈగ్రంథము మొదట 1884 సంవత్సరములోఁ దెలుఁగులిపిలోఁ జెన్నపట్టణమందలి శైవసిద్ధాంత ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడి శ్రీమల్లంపల్లి మల్లికార్జునలింగము, అత్తలూరు కోటిలింగము అనువారలచేఁ బ్రకటింపఁబడినది. గ్రంథమునకు వ్యాఖ్యానము లేకుండుటచే నిందచ్చటచ్చటఁ బ్రతిపాదితమయిన మీమాంసాధికరణముల కాఠిన్యముచే గ్రంథవిషయము పండితులకుఁ గూడ సులభగ్రాహ్యము కాకున్నది. ఈలోపమును నివారించుటకయి శ్రీకాశీక్షేత్రస్థ విశ్వారాధ్యసింహాసనాధ్యక్షులు, శ్రీమన్మహామహోపాధ్యాయ పండిత శ్రీశివకుమారశర్మమిశ్రులచే శరన్నామక వ్యాఖ్యను రచియింపించి తద్వ్యాఖ్యానసమేతముగ నీప్రస్తుతగ్రంథమును బ్రకటించిరి. కర్ణాటభాషలోఁ బూర్వము ముద్రింపఁబడిన మూలగ్రంథమొక దానిని వీరాధారముగాఁ గొనినట్లు గ్రంథభూమికవలనఁ దెలియనగును. తెలుఁగుప్రతికిని దీనికిని గొన్ని పాఠభేదము లచ్చటచ్చటఁ గాననగును. గ్రంథకర్త నందికేశ్వరావతారషట్స్థల పరబ్రహ్మానందపూజ్యపాదు లని తెలుఁగుప్రతిలోని యంత్యగద్యములలోఁ గానవచ్చుచున్నది. బసవేశ్వరపౌత్రుఁడును, మహేశాచార్యసూనుఁడు నగు నందికేశ్వరుఁడు గ్రంథకర్త యనియు నాతఁడు శ్రీమద్వీరశైవవిశిష్టాద్వైత విద్యాచార్య, పాషండాంబుజ మహాగజ, పాంచరాత్ర ప్రాలేయ చండకిరణ, అద్వైతకుంభికుంభదళన రౌద్రపంచానన బిరుదాంచితుఁడనియుఁ బ్రస్తుతగ్రంథమువలనఁ దెలియనగును. తెలుఁగుప్రతిలోని గ్రంథావతారిక యీగ్రంథమునఁ గానరాదు. దానిలో గ్రంథకర్త తనయుద్యమకారణము నిట్లు వివరించినాఁడు. "వేదశాస్త్రాణ్యనాలోచ్య కేచిత్పండితమానినః। ధారణం శివలింగస్య నాంగీచక్రు రమర్షితః॥ స్వయుంవరే వరం దేహి కరోమి భవదాజ్ఞయా తేషాన్నిరాససిద్ధ్యర్థం లింగధారణచంద్రికాం॥

ఇది లింగధారణసిద్ధాంత మనియు, ఖననసిద్ధాంత మనియు రెండుభాగములుగా రచియింపఁబడినది. అసంఖ్యాకము లగు శ్రుతిస్మృతిపురాణాగమాది ప్రమాణములచే నీసిద్ధాంతములు రెండును బాగుగాఁ బ్రతిపాదింపఁబడినవి. శరద్వ్యాఖ్యయు సార్థకనామమై దురవగాహవిషయములను సువిశదమొనర్చు

చుఁ బాఠకులకు మిగులనుపయుక్తముగ నున్నయది. వీరశైవమతజిజ్ఞాసువులకీ గ్రంథమత్యావశ్యకము. గ్రంథము వెల రు 3—0—0.

(3) వీరశైవేందుశేఖరము—దీనింగూర్చి ముందు బ్రకటింపఁబడును.

1. ఆంధ్రభూమి—సర్వాంశ విషయములను జర్చించు సచిత్రాంధ్రమాసపత్త్రిక. సంపాదకులును బ్రకాశకులును గూడ బ్ర॥ ఆంధ్ర శేషగిరిరావు బి.ఏ. గారు. వీరు పత్త్రికాప్రకటనానుభవము చాలకలవారు గావున నాంధ్రభూమిని గడు మెలఁకువతో నడపి యాంధ్రుల యాదరప్రోత్సాహములకుఁ బాత్రముగా నొనరించి ప్రఖ్యాతింగాంతురుగాక.

ఇప్పత్త్రిక నెలనెలకు 50 పుటలచొప్పున 25 వ తేదీని బ్రచురింపఁ బడుచుండును. వేపేరీ చెన్నపురి. చందా సం॥నకు రు 3. విడిసంచిక 0-4-0.

2. వినోదిని—ఇది యొక సచిత్రమాసపత్త్రిక. ఇందుఁ బ్రచురింపఁ బడువ్యాసము లన్నియు నవ్వుపుట్టించుచు హాస్యరసపూరితములై పాఠకులకు వినోదము గొల్పుచుండును. సం॥రమునకు చందా రు 1. విడిపత్త్రిక 0-2-0. నెం 234 రు గోవిందప్పనాయకర్ వీథి, చెన్నపురి. వినోదినీకార్యాలయమునను రైల్వేపుస్తకశాలలయందును బ్రతిముఖ్యపట్టణమందును సాధారణముగా దొరకును. బ్రకాశకులపేరు పాఠకులకుఁ దెలియుమార్గము పత్త్రికలోఁ గనబడదు.

3. గృహలక్ష్మి--దసరాసంచిక-చెన్నపురిలో డాక్టరు కే. యన్. కేసరి గారిచేఁ బ్రకటింపఁబడుచున్న గృహలక్ష్మియను మాసపత్త్రిక, ఆఱుసంవత్సరములనుండి దినదినాభివృద్ధి నొందుచున్నది. దానికిఁ బ్రతివత్సరమును దసరా సంచికయను నొకచక్కని సంచిక సర్వాంగసుందరముగా వెలువడుచున్నది. ఈసంవత్సరమునఁ గూడ దసరాకు (ఆఱవసంచిక) బైలుదేఱినది. పత్త్రికయేమి పత్త్రికలోనివిషయము లేమి స్త్రీలకే కాదు పురుషులకుఁగూడఁ జిత్తాకర్షకములై యున్నవి. వ్యాసములు పలువురు తరుణీమణులచే వ్రాయఁబడుచున్నవి. ఇయ్యది సర్వవిధముల భారతీప్రకృతిగా నలరారుచున్నది. దీనిసలహా సంఘములో ననేకులు సుప్రసిద్ధవిదుషీమణులును విద్వాంసులు నుండుటచే బత్త్రిక వివిధరుచులవారికిఁ దగినట్లు వివిధవ్యాసములతో విరాజిల్లుచున్నది. స్త్రీలయారోగ్య సౌభాగ్యములను పెంపొందింప సచిత్రముగఁ బ్రకటించు డాక్టరుగారి యుద్యమము కొనియాడఁదగినది. సర్వేశ్వరుఁ డీపత్త్రికకును బత్త్రికాసంపాదకులకును దీర్ఘాయువునొసంగుఁగాక !

*భోజదేవుని 'శృంగారప్రకాశము'.

—యీయుణ్ణి వేఙ్కటవీరరాఘవాచార్యులుగారు, బి. ఏ., కాకినాడ.—

(1). **విషయవివేకము:**——విద్వత్కవీంద్రుఁడును, కవికోకిలకల్పభూజుఁడును జగద్గీతకీర్తియు నగు భోజదేవుఁడు [క్రీ. శ. 11 వ శతాబ్ది] సంస్కృతమున వివిధ శాస్త్రవిచారకము లగు నుత్కృష్టగ్రంథము లనేకములు నిర్మించి గీర్వాణశారదారాధనము నొనరించియున్నాఁడు. అలంకారశాస్త్రగ్రంథ మగు నీతని 'సరస్వతీకంఠాభరణము' సుప్రసిద్ధమే. మఱియు నీతఁడు 'శృంగారప్రకాశ' మను బృహదలంకారగ్రంథమును గూడ రచించియున్నాఁడు. నేఁటిదనుక విద్వల్లోకవిదితము లగు నలఙ్కారగ్రంథములలోని కెల్ల నిది బృహత్తమ మనుట నిర్వివాదవిషయము. ఈ గ్రంథము 36 ప్రకాశములుగా విభజింపఁబడి యున్నది. ప్రతిప్రకాశముయొక్క పరిమాణము సుమారు వేయి యనుష్టుప్ శ్లోకముల గ్రంథమంతయుండును. ఇందలి మొదటి యెనిమిది ప్రకాశములలోను వ్యాకరణశాస్త్రమునకు సంబంధించిన శబ్దము, అర్థము, వృత్తి మొదలగు విషయములు వివరింపఁబడినవి. నవమప్రకాశమున గుణదోషములు, దశమప్రకాశమున నుభయాలంకారములును, నేకాదశప్రకాశమున మహాకావ్యవిచారమును, ద్వాదశప్రకాశమున నాటకవిచారము నొనరింపఁబడి యున్నవి. మిగిలిన 24 ప్రకాశములలోను రసవిచారము చేయఁబడెను. అందును 'శృంగారము'న కగ్రస్థాన మీఁబడెను. 'రస' మనఁగా 'శృంగారరసము'నకే చెల్లు నను భోజుని సిద్ధాంతము ననుసరించి యీ గ్రంథమునకు 'శృంగారప్రకాశ' మని యన్వర్థాభిధాన మొసఁగఁబడెను. ఇందలి మూఁడు ప్రకాశములు [22, 23, 24] గల గ్రంథభాగము [103 పుటలు] నాగరలిపిలో శ్రీ యదుగిరి యతిరాజస్వామిచేఁ బ్రకటింపఁబడియున్నట్లు విదితమే. శ్రీస్వామి 'శృంగారప్రకాశము'ను గూలంకషముగ వ్యాసంగ మొనర్చి యమూల్యము ను విపులము నగు పీఠికను రచియించి పైఁ జేర్కొనిన ప్రథమసంపుటములోఁ జేర్చి ప్రచురించిరి. ప్రతిప్రకాశమునందలి విషయమును సూచించుచుఁ బ్రతిప్రకాశముయొక్క యాద్యంత భాగములఁ గూడఁ బీఠికలో వీ రుల్లేఖించియున్నారు. శ్రీమత్పండిత ఆసూరి రంగస్వామి సరస్వతిగారు [బి. యే.] ఆంగ్లమున రచియించిన యుత్తమోపోద్ఘాతముగూడఁ

---

*ఈ వ్యాసము మూఁడుసంవత్సరములకుఁ బూర్వమున రచించితిని. ఏప్రిల్ 1933 లో రాజమహేంద్రవరమునఁ గవిశేఖర శ్రీ వడ్డాది సుబ్బారాయఁడుగారి యగ్రాసనాధిపత్యమునఁ జరిగిన ఆంధ్రసాహిత్యపరిషద్వార్షికసభలోఁ జదువఁబడెను.

వైనంపుటమునకుఁ జేర్పఁబడియున్నది. 31, 32, 33 ప్రకాశములుగల ద్వితీయ సంపుటము శ్రీస్వామివారిచే ముద్రింపఁబడుచున్నది. 26 వ ప్రకాశము సమగ్రముగా నుత్పన్నమయ్యెను. 25, 27, 29 ప్రకాశములలో విశేషముగా గ్రంథపాతము చూపట్టుచున్నది. నాటకవిచారక మగు ద్వాదశప్రకాశమును శ్రీమానవల్లి రామకృష్ణకవిచంద్రులు పరిష్కరించియున్నా రనియుఁ, దర్వరలో ముద్రింప నుండి రనియుఁ గాశీప్రసాదజయస్వాల్ పండితుఁడు* వ్రాసిన వ్యాసముం బట్టి తెలియుచున్నది. ఈవ్యాసము ప్రకటింపఁబడి నేఁటికి మూఁడువత్సరములైనది కాని నేఁటికిని శ్రీరామకృష్ణకవిగారా సంపుటము ను బ్రచురించియుండలేదు. వా రెప్పుడు దానిని బ్రచురింతురా యని స్వాతివానలకు ముత్తెపుఁజిప్పలవలె నువ్విళులూరుచున్నారము. ఈప్రకాశమున విద్వల్లోక మింతదనుకఁ గని విని యెఱుఁగనివియు, విలుప్తములును, నామమాత్రజ్ఞాతములు నగు ననేకనాటకములనుండి యుదాహరణము లొసంగఁబడి యున్నట్లు తెలియుచున్నది. ఈవ్యాసమున స్థలాంతరమున సూచింపఁబోవు 'స్వప్నవాసవదత్త'వృత్తాంతముగూడ నీప్రకాశములోనిదే. ఇఁక 'శృంగారప్రకాశము'నందలివిషయముల సూచించెద.

(2). ప్రకాశసంఖ్య.

1 వ ప్రకాశము: ప్రకృతిప్రత్యయోపపదనిపాతాదికవర్ణనప్రకాశము. (ప్రకృత్యాదిప్రకాశము)
2 ప్రాతిపదికాదిప్రకాశము.
3 ప్రకృత్యాదిశబ్దప్ర. (శబ్దప్రపంచము)
4 క్రియాద్యర్థచతుష్టయప్ర.
5 ఉపాధ్యాద్యర్థచతుష్టయప్ర. (ఉపాధ్యాదికభేదము)
6 విభక్త్యర్థాదిచతుష్టయప్ర. (అర్థవివేకము)
7 కేవలశబ్దసంబంధశక్తిప్ర.
8 సాపేక్షశబ్ద, శబ్దశక్తిప్ర. (శబ్దశక్తివికాసము)
9 దోషహానగుణోపాదానప్ర. (గుణదోషములు)
10 ఉభయాలఙ్కారప్ర.
11 రసవియోగప్ర.
12 ప్రబన్ధాఙ్గచతుష్షష్టిచతుష్టయప్ర.
13 రతి(?)ప్రకాశము.
14 హర్షాదిభావప్ర.
15 రత్యాలంబనవిభావప్ర.
16 రత్యుద్దీపనప్ర. (రత్యుద్దీపనవిభావవర్ణనము.)
17 అనుభావప్ర.
18 ధర్మశృంగారప్ర.
19 అర్థశృంగారప్ర.
20 కామశృంగారప్ర.

---

* "*King Bhoja's Art Criticism of Lyrical Poetry*"—K. P. Jayaswal, [Modern Review for June 1928. Pp. 722-25]

21 మోక్షశృంగారప్ర.
22 అనురాగప్ర.
23 సంభోగవిప్రలంభశృంగారప్ర.
24 విప్రలంభశృంగారప్ర.
25 ప్రథమానురాగసాధర్మ్యము
(ఇటఁ జాల గ్రంథము లోపించినది)
26 అంతయు నుత్సన్నమైనది
27 అభియోగవిధిప్ర.
(ఇక్కడనుజాల గ్రంథముపోయినది)
28 దూతవిశేష,దూతకర్మోపవర్ణనప్ర.
29 దూతప్రేషణ, సందేశదానప్ర.
(ఇటను గ్రంథపాతము గలదు)
30 మానప్ర.
31 ప్రవాసోపవర్ణనప్ర.
32 కరుణరసవినిర్ణయప్ర.
33 సంభోగశబ్దార్థప్ర.
34 ప్రథమానురాగప్ర.
35 మానాంతరాదిప్ర.
36 సంభోగావస్థాప్రకాశ మను షట్ త్రింశ ప్రకాశము.

(3). ఈ గ్రంథమునఁ బేర్కొనఁబడిన గ్రంథకర్తలు, గ్రంథములు.

1 ధర్మకీర్తి.
2 పంచశిఖుఁడు.
3 వాగురి.
4 వికటనితంబ.
5 విశాఖదేవుఁడు.
6 శాకల్యుఁడు.

ఇఁక నీ గ్రంథమున నుట్టంకితము లగు గ్రంథములఁ బేర్కొనియెదను. ఇందైదాఱు గ్రంథములో తప్ప మిగిలిన వన్నియు నసూర్యంపశ్యములే యనఁ దగును.

1 అనజ్గవతి.
2 అబ్ధిమథనము.
3 అభిసారికావంచితకము.
4 ఇందులేఖ
5 ఇందుమతి.
6 ఉదయనోదయము.
7 ఉపాహారణము.
8 ఉదాత్తరాఘవము.
9 కుందమాల [ముద్రితము]
10 కువలయాశ్వచరితము.
11 కృత్యారావణము[ఇది భావప్రకాశమునఁ గూడ నుద్ధృతము. అభినవభారతి,వక్రోక్తిజీవిత,సాహిత్యదర్పణములలోఁ గూడ నుట్టంకితము. దీనింగూర్చిన వ్యాసమును మద్రపుర ప్రాచ్యపరిశోధకపత్రికలోఁ జూడనగును II సం. 3, 4, సంచికలు. జూలై, అక్టోబరు 1928]
12 కృష్ణచరితము.
13 చారుమతి.

[ఈవిష యనూదికను బ్రిదర్శించుటకు నా కుపజీవ్యగ్రంథములు: (1) శ్రీయతిరాజస్వామి సంస్కృతపీఠిక. (2) మహామహోపాధ్యాయ, సాహిత్యాచార్య రామావతారశర్మ (M. A.) మహోదయులు "సుధ" యనుహిందీమాసపత్రికయొక్క 'సాహిత్యాంకము'లో 'శృంగారరసము' అను శీర్షికతో వ్రాసినవ్యాసరాజము. అగష్టు 1928.]

14 చిత్రలేఖ.
15 ఛలితరాఘవము. [ఛలితరామమని సరస్వతీకంఠాభరణములోఁ గలదు.]
16 తాపసవత్సరాజము. [శ్రీ యతిరాజస్వామిచేఁ బ్రకటితము. సరస్వతీకంఠాభరణోట్టంకితము.]
17 త్రైలోక్యసుందరి.
18 దమయంతి
19 దేవీచన్ద్రగుప్తము.
20 పార్థవిజయము. [పై నుదాహరించిన 'జర్నల్ ఆఫ్ ఓరియంటల్ రిసెర్చి' II సం. 3, 4 సంచికలలో దీనిం గూర్చిన వ్యాసము గనునది.]
21 పుల్లనకము.
22 బృన్దావనము.
23 బృహత్కథ.
24 భీమకుల్య.
25 మత్స్యహసితము.
26 మలయవతి.
27 మదాలసాఖ్యాయిక.
28 మాధవిక.
29 మారీచవధ.
30 మాలతిక.
31 ముకుటతాడితకము. [దీనిం గూర్చిన నా వ్యాసమును మార్చి 1930 భారతిలోఁ గాంచునది.]
32 రతివిలాసము.
33 రామచరితము.
34 రామాభ్యుదయము [దీనిం గూర్చిన వ్యాసము పైనుదాహరించిన 'మద్రపుర ప్రాచ్యసాహిత్యపరిశోధకపత్త్రిక' III సం. 3 సంచిక. 1929 లోఁ గనునది.]
35 రాఘవానందము.
36 రామాయణము.
37 రావణవధ.
38 లక్ష్మీస్వయంవరము.
39 లీలావతి.
40 విక్రాన్తశూద్రకము. [సరస్వతీకంఠాభరణమునఁ గూడ నుద్ధృతము]
41 వినయవతీశూద్రకము.
42 శకుంతిక.
43 శఖాడిశభోపయమము.
44 శూద్రకకథ.
45 స్వప్నవాసవదత్తము.
46 స్వయంప్రభ.
47 సుధద్రాహరణము.
48 హయగ్రీవవధ. [దీనిం గూర్చిన నా వ్యాసమును ముందు ప్రకటించెదను]
49 హరవిలాసము. [దీనిఁ గూర్చిన నా వ్యాసమును ఉగాదిసంచికలోఁ జూచునది. 1930 31 సం.]
50 హరివంశము.
51 హరివిజయము.
52 హరిశ్చంద్రచరితము.

(4) గ్రంథకర్తృత్వవిచారము:- ప్రకృతము ప్రచురింప బడుచున్న 'శృంగారప్రకాశము' భోజునిదే యనుసిద్ధాంతమును నిర్వివాదముగఁ బ్రతిపాదింపఁ

దగును. సంస్కృతపీఠికలో నొసఁగఁబడిన యాయా ప్రకాశముల యాద్యంత భాగములలో నీవిషయమై యనేకములగు నుపపత్తులు లభించుచున్నవి. భోజుని 'శృంగారప్రకాశము'లోని వని ధర్మసూరి 'సాహిత్యరత్నాకరము'న [334 పు. తెలుఁగు ప్రతి] నుట్టంకించుకొనిన 'శృంగారవీర కరుణాద్భుతహాస్యరౌద్ర', 'వీరాద్భుతాదిషురసేషు' అను రెండు శ్లోకములును 'శృంగారప్రకాశము'నఁ [I ప్రకాశము] గృత్యాదిశ్లోకములలోని 6, 7 శ్లోకములే యని మెఱుంగునది. తనకృతికి సాహిత్యప్రపంచమున నమరత్వము సిద్ధించునుగాక యని భోజుఁడు రచించిన—

"శ్లో. యావన్మూర్ధ్ని హిమాంశుకందలభృతిః స్వర్వాహినీ ధూర్జటే
ర్యావ ద్వక్షసి కౌస్తుభస్తబకితే లక్ష్మీ ర్మురద్వేషిణః
యావ చ్చిత్తభువ స్త్రిలోకవిజయప్రౌఢం ధనుః కౌసుమం
భూయా త్తావ దియం కృతిః కృతధియాం కర్ణావతంసోత్పలమ్."

అనుశ్లోకము భోజుని 'సరస్వతీకంఠాభరణము' [నిర్ణయసాగర ప్రచురణము. 648 పు]నఁ గూడ నుపసంహారశ్లోకముగాఁ గానవయ్యెడిని. రసపక్షవాదమును భోజుఁడు సూత్రప్రాయముగా 'సరస్వతీకంఠాభరణము'నందలియీ క్రిందిశ్లోకమున నుడివియున్నాఁడు:

"శ్లో. రసోఽభిమానోఽహంకారః శృఙ్గార ఇతి గీయతే
యోఽర్థ స్తస్యాన్వయా త్కావ్యం కమనీయత్వ మశ్నుతే."

[—V పరి. రసవివేచనము. 1 శ్లో. 474 పు.]

ఈయర్థమునే 'శృంగారప్రకాశము'నందలి యీ క్రిందిశ్లోకములో భోజదేవుఁడు నుడివియున్నాఁడు:—

శ్లో. అప్రాతికూలికతయా మనసో ముదాదే
ర్య స్సంవిదోఽనుభవహేతు రిహాభిమానః
జ్ఞేయో రసః సరసనీయతయాత్మశక్తే
రత్యాదిభూమని పున ర్వితథా రసోక్తిః" —శృం. ప్ర. I ప్ర. 8 శ్లో.

ఈరెండు గ్రంథములలోని గద్యములును సమానముగానే యున్నయవి. "సరస్వతీకంఠాభరణము"లో నీతఁడు సరసము విరసము నగు వాక్యముల నిట్లు చమత్కారముగాఁ దెల్పియున్నాఁడు.

శ్లో. పశ్యతి శ్రీరితి వాక్యే హి న రసః ప్రతిభాసతే
విలోకయతి కాన్తేతి వ్యక్తమేవ ప్రతీయతే"—స. కం. V పరి. 4 శ్లో.

సాహిత్యపాథోనిధిని మథించిన వాఁ డగుటంజేసి 'సరస్వతీకంఠాభరణము' నందు వలెనే "శృంగారప్రకాశము"నఁ గూడ భోజుఁడు తనలక్షణముల కనేక కావ్యరత్నములనుండి లక్ష్యముల నుల్లేఖించియున్నాఁడు. అపార కావ్యరత్నాకరమునుండి యీతఁడు "సరస్వతీకంఠాభరణము"న 1500 శ్లోకరత్నములను 'శృంగారప్రకాశము'న నించుమించు 16000 శ్లోకరత్నములను సంగ్రథనము చేసెను. 'కవీన్ద్రవచనసముచ్చయము,' వల్లభదేవుని 'సుభాషితావళి' శార్ఙ్గధరుని 'శార్ఙ్గధరపద్ధతి'-శ్రీధరదాసుని 'సదుక్తికర్ణామృతము' మొదలగు ప్రాచీన సుభాషితసుధానిధులవలెనే భోజుని యలంకారకృతి ద్వయము సారస్వతపరిశోధకులకుఁ, గవితాపిపాసువులకుఁ గూడ నత్యంత చేతోమోదమునొసగూర్చుచుండును. భోజుఁడు లక్ష్యముం జూపకుండ నొక్కవిషయమునైన వక్కాణింపఁడు.

(5) భోజునిశయ్య:—'శృంగారప్రకాశము'న భోజునిచే రచింపఁబడిన శ్లోకములు స్వల్పసంఖ్యాకములు మాత్రమే కలవు. ప్రమాణశ్లోకములు, లక్ష్యశ్లోకములు నగు నాకరములు దక్క మిగిలిన గ్రంథ మంతయు గద్యమయమే. భోజుని గ్రంథములయందును, నాఁటి కావ్యవాఙ్మయమునను సామాన్యముగాఁ గానవచ్చు భావభాషాసమావేశకౌశలము, సౌకుమార్యమును "శృంగారప్రకాశము"నందలి భోజుని శ్లోకములందుఁ గానవచ్చుచున్నది. గద్యభాగముల శయ్య పద్యభాగముల శయ్య కణుమాత్రమును దీసిపోదు. శబ్దార్థములు రెండును మత్యౌదార్యవిలసితములు. ఉదా:—

"శ్లో. ఆమ్నాసిషు ర్దశరసా న్సుధియో వయంతు
శృఙ్గార మేవ రసనా ద్రస మామనామః"—శృం. ప్ర. I ప్ర 6 శ్లో.

"వీరాదయో మిథ్యారసప్రవాదాః శృఙ్గార ఏకైక శ్చేత త్పునః శబ్దార్థయో స్సాహిత్యమామనన్తి".—శృం. ప్ర. I ప్ర. [పీఠిక VII–VIII పు]

రసము చిప్పిలునట్టి లఘుకావ్యములు [Lyrics] సంస్కృతకవీన్ద్రుల కంటెఁ బూర్వమే హాలశాతవాహనుఁడు [గాథాసప్తశతి] మొదలగు ప్రాకృత కవులు విశేషముగా రచించియుండిరి. భోజుని కాలమునకు [క్రీ. శ. 11వ శతాబ్ది] సంస్కృతప్రాకృతములరెంటియందును, ఈరసగీతవాఙ్మయము[Lyrical

Literature] విశేషముగా నభివృద్ధినొందినయది. అట్టియెడల భోజుఁడు కావ్యనిర్మాతలను, గావ్యపరిశోధకులును రసికులు నగునాలఙ్కారికుల నొకపరిషత్తుగా సమావేశ మొనరించి, సంస్కృతప్రాకృతకవితారత్నాపణమునుండి యించుక స్థూలములు నమూల్యములు నగుశ్లోకరత్నముల సుభాషితసర్వస్వ మనఁ దగు సంధాన గ్రంథముగాఁ గ్రోడీకరింపించి యుండును. కవి గానివాఁడు ధారానగరమున నుండరా దని భోజునియనుశాసనమఁట కవితాదేవత తాండవ మొనరించునట్టి భోజుని ప్రసన్నవదనాంభోజమునొక్కసారియయిన నవలోకించుభాగ్యమబ్బెనేని నిరక్షరకుక్షికిని సద్యఃకవితాప్రాప్తి కల్గుచుండెడిదఁట * అట్టి మహనీయుఁ డగుభోజుఁడు దక్క, సారస్వతవిషయమున నిట్టిమనకార్యమునకు నడుముకట్ట నర్హతరు లిఁక నెవ్వ రుందురు? భోజుని ప్రతికృతియుఁ దన్నిర్మితమగు [250 చదరపుమైళ్ళకంటె నెక్కువపరిధిగల] విశాలసరోవరరాజమువలెనే సజీవమై సారగర్భమై సౌందర్యసంపన్నమై యలరారుచుండును. తనకుఁ బిమ్మటఁ గావ్యకుసుమావళి నాస్వాదింప నుత్కంఠగొను రసికాళికి మహోపకారకముగ భోజుఁడు ప్రాక్తనప్రాకృతసంస్కృతకవితోద్యానము నన్వేషించి, సజీవమును, సారవంతమును, నమరత్వప్రపాదకము నగుకవితామృతమును 'శృంగారప్రకాశ'మను నీకృతిభాజనమున సంగ్రహించియున్నాఁడు. ఈకృతినిర్మాణావసరమున భోజున కిట్టియభిప్రాయమే యుండియుండు నని యీగ్రంథమును బరిశీలించుబోద్ధలకుఁ దెలియకపోదు.

(6) భోజునిప్రాకృతకవితాదరణము :—భోజుఁడును, దదనుయాయులును సంస్కృతకవితాసుధాస్వాదనముతోడనే తృప్తినంది యుండలేదు. అతిరుచ్యకవితాసుధామయ మగుప్రాకృతసారస్వతమధుకోశముం గూడ వీ రన్వేషించి యందలియమృతముం గూడ 'శృం. ప్ర.' అను నీకృతిపాత్రమున సంగ్రహించియుండిరి.

భోజుఁడు ప్రామాణికుఁ డగునాలంకారికుఁడే కాక శబ్దశాస్త్రనిష్ణాతుఁడని 'శృం. ప్ర.' లోని మొదటి యెనిమిది ప్రకాశములవలనను, దన్నిర్మితమగు 'సరస్వతీకంఠాభరణ'మను (స్వతంత్రవ్యాకరణగ్రంథము)వలనను విశద మగుచున్నయది. ఈతఁడు ప్రాకృతసారస్వతసాగరమునఁగూడ నోలలాడిన ప్రథితప్రజ్ఞుఁడు. 'శృంగారప్రకాశము'న సంస్కృతశ్లోకములకంటెఁ బ్రాకృతగాథలే

* సాలభంజికలిచ్చిన వరములవలనఁట.

ప్రచురముగా నుట్టంకింపఁబడియున్నయవి. భోజునకు సంస్కృతశ్లోకములకంటెఁ బ్రాకృతగాథలే యెక్కుడు ప్రహర్షహేతువులగునట్లు తోఁచెడిని. ఇందువలన నాఁడు ప్రాకృతకావ్యములు సార్వజనీనములై విలసిల్లుచుండెడివని తెలియుచున్నది. సంస్కృతకృతికల్పనముకంటెఁ బ్రాకృతకావ్యవిరచనమే నాఁడు విశేషాదరణీయముగా నుండియుండును. కాని యీ ప్రాకృతకవితాకల్పకములు గూలంకష కాలప్రవాహముచే నిర్మూలింపఁబడియుండును. హాలసాతవాహనుని 'సప్తశతి' రాజశేఖరుని 'కర్పూరమంజరీ'సట్టకము, వాక్పతియొక్క 'గౌడవధ' మొదలగునుత్కృష్టకావ్యములు ప్రాకృతమున స్వల్పసంఖ్యాకములు మాత్రమే మనకు సుపరిచితములై యున్నయవి. బాలకవియుఁ, గవిరాజు నగురాజశేఖరునకు నాతనిభార్య యగు 'అవన్తిసుందరీ'విదుషీమణికిని బ్రాకృతకవన మన విశేషాదరము గలదు. తనసతీతోషణమునకే యితఁడు 'కర్పూరమంజరి'ని నిర్మించియున్నాఁడు. అవన్తిసుందరి యలంకారశాస్త్రమునసే కాక ప్రాకృత గాథారచనమునను నందెవేసినచేయి. ఈమె రచించినప్రాకృతగాథలు హేమచంద్రుని 'దేశీనామమాల'లో నుల్లేఖింపఁబడియున్నవి. ఈవిషయములం గూడ నాఁడు ప్రాకృతకవితకుఁ గలయాదరము విశదమగును. ప్రాకృతవైశిష్ట్యమును రాజశేఖరుఁ డిట్లు లభివర్ణించియున్నాఁడు.

(i) ఛాయ:—"అర్థనివేశా స్త ఏవశబ్దా స్త ఏవ పరిణమన్తోఽపి
ఉక్తివిశేషః కావ్యం భాషాయా భవతి సా భవతు."

(ii) "పరుషాః సంస్కృతగుమ్ఫాః ప్రాకృతగుమ్ఫోఽపి భవతి సుకుమారః॥ పురుషమహిలానాం యావ దిహాన్తరం తేషు తావత్"

కర్పూరమంజరి. I.—7, 8 శ్లో.

వాక్పతిరాజుకూడ 'గౌడవహో'లోఁ బ్రాకృతప్రాశస్త్యము నిట్లు వ్రాసియున్నాఁడు.

(iii) "ఛాయ:— నవ మర్థదర్శనం సంనివేశశిశిరాబన్ధర్ధయః
అవిరళమేతద్ ఆభువనబన్ధ మిహ కేవలం ప్రాకృతే".-గౌడవధ-9-శ్లో.

(iv) "సకలా ఏతత్ ప్రాకృతం వాచో విశన్తివ
ఇతశ్చ ప్రాకృతా ద్వినిర్గచ్ఛన్తి వాచః అగచ్ఛన్తి సముద్రమేవ
నిర్యాన్తి సాగరాదేవ జలాని"—అదే 93 శ్లో.

క. కరణము తనమేలిక కృప,కరణము నిర్ణయగుణాధికరణము ప్రజకు
న్శరణము పగవారలకును, మరణము నాఁ జెల్లు నీతిమంతుం డైనన్. ౯౯

ఉ. వ్రాలకు సందియంబువడ వ్రాయక మోసము పుట్టనీక గ
ర్వాలసుఁడై సుఖింబడక యప్పటికప్పటి కిష్టబుద్ధితో
నేలికచిత్తవృత్తిఁ జరియించుచు నుండియు నెద్దియైనఁ ద
త్కాల మెఱింగి చేయునది కార్యము రాజహితాధికారికిన్. ౧౦౦

క. అధికారము గైకొని బహు,విధముల నాయమును వ్యయము వినిపింపక యే
యధికారి యుడఁచె మఱి వాఁ, డధికారియు కాక పతికి నాప్తుం డగునా.

క. కావున నిమ్మెడ నను హిత, సేవకునింగాఁ దలంచి చిత్తములోనన్
భావించినయట్లైనను, నావిన్నప మవధరింపు నరలోకేంద్రా. ౧౦౨

వ. అట్లు కాదేని యెత్తువెరసైన నవధరింపు మని మ్రొక్కి యోవదాన్యశిరో
మణీ బట్టుపట్టుకొని చన్న రత్నధనస్వర్ణసంఖ్య చూచిన నేఁబదికోట్లు నలు
వదిలక్షలయ్యె ననిన నుల్లంబున సంతసిల్లి. ౧౦౩

క. తెలియఁగల దొకటి వినునా,సెలవున నతఁ డర్థ మట్లు చేకొని చనిమె
న్నల దనుచు నడ్డపెట్టక, నిలువక పంపినది చాలు నీపని యొప్పన్. ౧౦౪

మ. అనినం గ్రమ్మఱ మ్రొక్కి వాఁడు నరలోకాధీశ నీయాజ్ఞఁ గాం
చనరత్నాంచితశేఖరంబు కరణి న్సర్వక్షమాధీశులు
న్వినయానమ్రశిరస్కులై శిరముల న్విఖ్యాతిగాఁ దాల్చి నీ
పనివారై నెగడంగ నీ సెలవుఁ దప్పంజేయ నే నెవ్వఁడన్. ౧౦౫

క. ఎత్తఱినైనను బతి దన, చిత్తగతిం దగవు మీఱి చెప్పిన పని మా
ఱుత్తర మీయక చేసిన, నుత్తమసేవకుఁడు వాఁడె యుర్వీరమణా. ౧౦౬

చ. పనిచినఁ *బోనివాఁ డొకఁడు పంచినఁ దా నొరుఁ బంచు నొక్కరుం
†డను విది గాదటంచు నెదురాడు నొకం డొకఁ డొంటిఁ బోవరా
దను నొకఁ డప్పు రోగినను నాపని గాదను నొక్కరుండు పా
మ్మనఁగఁ జలించు నొక్కఁడు జనాధిప ‡యేడ్వరుఁ గష్టసేవకుల్. ౧౦౭

గీ. ఆజ్ఞదప్పట పతి యాయువు దరపుట, కాన నర్థ మెంతయైన నేఁడు
పోవుఁగాక యేను దేవరయానతి, దప్పఁజేయుదునె హితత్వ మేది. ౧౦౮

---

*బోయిరాఁడొకఁడు. †డనునిది గాదటంచు. ‡యేడ్వురు. అని మూ.

వ. దేవ నీయానతి కనుగుణంబుగ సమూల్యరత్నాది సువస్తువు లెల్లను దాఁ
పురంబు సేయక చూపిన నతఁడు తన యిచ్ఛకొలంది నె యవారితంబుగా
నింతధనంబు గొని చనియె ననిన మిక్కిలి సంతసిల్లి నవ్వుచు నాలెంకకు
లక్షధనంబు ఘనదనం బొసంగెఁ గావున ౧౦౯

క. నీకంత యీవి గలుగక, యీకడ నడు గిడఁ దరంబె యేగు మనిన నా
భూకాంతునిగుణము లుప,శ్లోకించుచు నృపుఁడు మగిడి లోనికిఁ జనియెన్.

— ॥ ముప్పదియవబొమ్మకథ ॥ —

వ. మఱియు నొక్క శుభావసరంబున. ౧౧౧

క. నెఱయు మగతనము గలిగియు,నొఱపుగ జగములకు దల్లియుం దండ్రియు నా
నెఱుకపడనొప్పు మేనను, దెఱవయు మగవాఁడు నైన దేవరఁ దలఁతున్.

మ. అనుచు న్భోజనరేశ్వరుండు మఱియు న్యత్నంబున న్రత్నకీ
లనరమ్యం బగు నమ్మహాసనముపై లక్ష్మీకళాసుందరా
ననుఁ డై పాదసరోరుహం బిడు నెడ న్వారించి యాపాంతకాం
చనపాంచాలిక యిట్లను న్సరసవాచాలత్వ మేపారఁగన్. ౧౧౩

ఉ. భోజనరేశ్వరా మగిడి పొమ్మెద నెప్పటి యట్ల క్రమ్మఱన్
రాజసవృత్తి నెక్క ననురాగము గైకొని వచ్చె దింతటం
దేజముగల్గునే వసుమతిం బ్రతి లేని వదాన్యవృత్తి మా
రా జగు విక్రమార్కు సరిగాక పదం బిడఁ జెల్ల దేరికిన్. ౧౧౪

క. అతని వదాన్యత్వము విన,మతిఁ బ్రియము మగునేని వినుము *మందారముసం
తతదానశాలియనఁ దగు, నతనికి సరిరాక వెలుక నై తలవాంచెన్. ౧౧౫

ఉ. దండితశత్రుమండలుఁడు దానగుణార్కసుతుండు నైథవా
ఖండలుఁ డార్తరక్షణనికామసముద్యతమానసుండు మా
ర్తాండసమానతేజుఁడు ప్రతాపసమగ్రభుజుండు మేదినీ
మండల మెల్ల నేలె గరిమంబున నబ్ధులు నాల్గు మేరగన్. ౧౧౬

క. సాహసభూషణుఁ డొకనాఁ, డీహాగ్రమునఁ దలఁచి నిశ్చయించి కలిమిచే
నైహికసుఖమగు ధర్మో,త్సాహమునఁ బరోక్షసుఖము సమకూరఁదగున్.

క. ఈరాజ్యంబున కిటునఁ,పారసుఖం బొదవె జన్మసాఫల్యముగా
నేరీతి నైన ధర్మా,చారంబున నొందవలయు స్వర్గసుఖంబున్. ౧౧౮

*మందారము సం, తతమును సంతానముఁ దా, నతనికి,

మ. అనుచుం గల్పితనిశ్చయుం డగు నరేంద్రాధీశుచిత్తంబు వ
ర్తన మూహించి తదీయసమ్మతికి నుత్సాహంబు రెట్టింప నా
య్యనఁ దన్మంత్రివరుండు నట్లై నిరపాయస్వర్గసౌఖ్యంబు నీ
కనుమానం బగునే యనంతసుకృతవ్యాపారసంచారికిన్. ౧౧౯

సీ. అతిథిసత్కారంబు నార్తరక్షణమును దానంబు దయయు సత్యవ్రతంబు
తెలియఁగాఁ జేసినధర్మంబు తనతోడి నీడయై చనుదెంచుఁ దోడుగాఁగఁ
జిత్తంబు నానాఁటి చింతఁగూరకమున్న యాత్మసంపదలు పొలియకమున్న
ముదిమిచే సంధులు వదలకమున్న రోగంబున నొక్కటిఁ గాకమున్న
పుణ్యమార్జింపఁ డవసరంబునకు మొదల
గట్టియాధనములు గూడఁబెట్టుకొంట
జీవ మెడలంగ సుకృత మార్జింపఁజూచుట
నిల్లు గాలంగ నుయి త్రవ్వనేగు టండ్రు. ౧౨౦

క. ఈవచనం బితరులకొఱ, కై వినిపింపంగవలయు నది నీకడ స్వా
భావిక మైనది గావున, నీవెఱుఁగనియట్టి ధర్మనిరతులు గలవే. ౧౨౧

క. నావుడుఁ గడు మదినుబ్బుచుఁ, నై విప్రులకిండ్లుఁ గృతులు నర్థము వనముల్
బావులు నూతులుఁ జెఱువులు, దేవస్థానములు నిలిపెఁ దేఁకువ కెక్కన్. ౧౨౨

ఉ. ఎక్కడఁ జూచినన్ సుకృత మిన్నికకెక్కఁగఁ గీర్తిసంపద
లెక్కునిధంబులన్ ధరణిఁ బెంపు వహింపఁగ నానరేశ్వరుం
డొక్కఁడె తీర్థసేవనసముత్సుకుఁడై పరివార మెల్ల న
ల్లిక్కులయందుఁ గొల్చి చనుదేరఁగ నర్మద కేగె సొంపుగన్. ౧౨౩

చ. కరితురగాదిసైన్యపరికల్పితమార్గనివేశుఁ డౌచు ద
వ్వరిగి యవంతినాథుఁడు నిరంతరవారివిహారశీలసుం
దరతరరాజహంససముదాయసమాహితశర్మద స్నిజ
స్మరణనివారితోన్మదభుజంగమదుర్మదఁ గాంచె నర్మదన్. ౧౨౪

క. కనుఁగొని కడుఁ బ్రియమున నె, మ్మనమునఁ బ్రణమిల్లి యచటి మాంధాతృపురం
బున విడిసి యనుచరులుఁ దా, ననునదికిం జని మునిజనమనోరథమలరన్. ౧౨౫

మ. చనియాతీర్థములో సచేలముగ సుస్నానంబు గావించి నూ
తనవస్త్రాభరణానులేపనముల గాత్రం బుజ్జ్వలస్ఫూర్తిగా
గొని రాజిల్లఁగ నిల్చి విప్రవరులన్ గోభూతిలార్థాది దా
ననిరూఢిం దనిపె న్రవిగ్రహణపుణ్యం బైనకాలంబునన్. ౧౨౬

క. కొంకక యిచ్చుచు వెలువడి, శంకరుఁ గింకరమనోవశంకరు నురగా
లంకారు నచట గలిగిన, యోంకారేశ్వరునిఁ గొలిచె నుచితార్చనలన్.

మ. భువనాధీశ్వరు డిట్లు తత్పరమశివుం బూజించి సేవించి త
ద్భవనప్రాంగణరత్నమండపములోఁ బర్యంతభూమీశులుం
గవులు న్భట్టులు గానవేత్తలు నలంకారజ్ఞులు న్మంత్రులు
న్యువతీస్తోమము లెంకలుం గొలువఁగా నుల్లాసియై యుండఁగన్. ౧౨౮

మ. ఒకనాఁ డాళికుఁ డేగుదెంచి సభలో నుత్క్షిప్తహస్తాగ్రుఁడై
ప్రకటాశీర్వచనక్రమంబున నిజప్రౌఢత్వ మేపార గా
సకలాభిజ్ఞత చూపఁ బూని కలికన్ త్వత్కాంత నీకీర్తికాం
తకు నీ కేడుజగంబు లొక్కకణికాసౌధం బై వెలుంగుం గదా. ౧౨౯

ఉ. ఓనరనాథచంద్ర సుగుణోత్తమ యిచ్చట నాప్తవర్గముల్
దీనుల బట్లను న్ధరణిదేవతలం గవులం బ్రియోక్తి స
న్మానము లేర్పడంగ ననుమానము సేయక యాదరించు నీ
దానమహోత్సవంబు విని దవ్వులనుం డిదె చూడవచ్చితిన్. ౧౩౦

గీ. అర్థివన్నె మెత్తు వటుగాక నేర్పరి, వన్నె మెచ్చువడయు టరిది కడిఁది
నేఁటి కొక్కవిద్య నేమెఱయించెద, నవసరంబు నాకు నానతిమ్ము. ౧౩౧

క. అనుడుఁ దదీయకళావ, ర్ణనలాలసుఁ డగుచు నవసరం బిచ్చినఁ దా
వాని నామేళము గూడ్కొని, ఘనవినిమోద నంచు వెడలిపోవకుఁ డేగెన్. ౧౩౨

సీ. అమ్మేడ నొకక్రొత్తమైనమహాపీఠుఁ డందియ డాకాల నమరఁ బూని
బాగుగాఁ బులిగోరు పట్టు దిండుగఁ గట్టి నునుపార మేనఁ జందన మలంది
తిలకంబు కస్తూరిఁ దిలకించి చొళ్ళెంబు చెంగులపాగతోఁ జెక్కులీలా
హనుమంతు వ్రాసిన యరిగబిళ్లయు వాలుఁగరములజగులక్ష్మి గడలుకొనఁగ
నొకఁడువచ్చె వెనుక నొక్కబింబాధరి, యంచుమువ్వటిముసుఁ గమరఁ బెట్టి
మేనికాంతి కప్పులోనఁ గ్రిక్కిరియంగ, హంసయానయగుచు నరుగుదేర.

క. *వచ్చి నృపుంగని మ్రొక్కిన, నచ్చో నొకమంత్రి యోమహాపీఠుఁడ నీ
వెచ్చోటనుండి సతితో, నిచ్చటి కరుదెంచినాఁడ వెవ్వఁడ వన్నన్. ౧౩౪

శా. †ఆపీఠుండు వినీతుఁడై మనుజలోకాధీశుతో నిట్లనున్
దేవాధీశునిబంట నొక్కెడ బలోద్దీర్ణుండ నై తప్పగిం

---

*వచ్చి పరిణమిల్లినిల్చిన, †ఆపీఠుఁడు వినతుండై, భూవరుతో నిట్లు పలికెఁ బోలుపల రంగా- దేవతలు దానవాదుల, తో వైరముపూని నన్నుఁ దోడ్పడఁదలఁచిర్.

గావింపం గని నన్ను హీనపదునిం గాఁజేసిన న్వచ్చినా
*నీ వా మేత్రుణ నాదుభార్య యిట నా కిష్టంబుగా వచ్చితిర్. ౧౩౫

క. క్రమ్మఱ నింద్రుఁడు రిపుసై, న్యమ్ములు పోరాడ వచ్చునవసర మని యు
ద్ధమ్మునకుఁ దోడుపడ నను, రమ్మని పుత్తెంచె నిపుడు రాజవరేణ్యా. ౧౩౬

క. నే నరుగంగ నక్కడ నా, దానవయుద్ధమున సుదతి దలఁకెడు నిట నే
మానవుఁడు హితుఁడు లేఁ డటు, గాన పతికి నీవె ప్రాపుగాఁ దగుదధిపా.

ఆ. †పాలనంబు సేయు ప్రభుఁడవు నీకంటె, నొంటుచోట నుంచు టురవుగాదు
దిక్కులేని ప్రజకు దిక్కునీ వటుగానఁ, దరుణి నరసికొమ్ము తండ్రికరణి. ౧౩౮

క. అని యప్పగించి సభలో, వినువారలుఁ జూచువారు విస్మయమందన్
హనుమంతునొడ్డనముతో, హనుమంతుని పగిది నెగసె నాకపథమునకున్.

క. మిన్నంట నెగసి నరులకుఁ, గన్నంటిన యంతదవ్వుఁ గానంబడి య
త్యున్నతగతిఁ గనుపట్టక, చన్నం గని చోద్యమందె జనపాలుండున్.

సీ. అమ్మీఁద దేవాసురాహవం బైనట్లు కంచుకుహోనాద్యఫణితు లెసఁగెఁ
బొడువుఁడు తలద్రెంచుఁడు కుఁడు నానిట్లు పెడబొబ్బలార్పులఁ ముసలువడిరె
నంతలోపల హనుమంతునొడ్డనముతోఁ గూడ నాతని చేయూఁగూలె ధరణిఁ
దరువాత వాలుతో దక్షిణహస్తంబు నందియుతోఁ గాలునట్లు పడియెఁ
దోడి కాలును దెగితొడఁ గెంజెంగులపాగ, చొల్లియంబుతో సద్రెళ్ళెఁ దలయుఁ
ద్రిందుతోడఁగూడ ‡కొమె దెగువదగదొర్లెఁ, గొలువులోనఁ జూడ ఘోరమయ్యె.

ఉ. ఎక్కడినుండి వచ్చె నితఁ డెవ్వఁడొ యింద్రునిబంట నంచుఁ దా
నిక్కమలాక్షి నుంచి దివికేగి సురాసురసంగరంబునం
ద్రక్కున నక్కఁ డిట్లు కడికండలునయ్యె నటంచుఁ గొల్వులోఁ
బెక్కువిధంబుల న్నృపుఁడు బేర్కొని విస్మయమంది రందఱున్. ౧౪౨

గీ. మీఁది మునుఁగువచ్చి మెలఁతుక యులుకలు, చక్కనుజ్ఞ యవ్వ దక్కజముగ
నధిపునవయవంబు లాయొడ్డనంబుతోఁ, గూడఁ దిగిచి బెగడుగొనకపలికె.

క. ఓనరనాయక యింకిట, నేనుండుట తగదు సమరనిహతుని పీరు
న్నానాథుఁగూడ నేగెద, నానతి యీవలయు నాకు నగ్గిసారంగన్. ౧౪౪

---

*ఈవామేతృణభార్యగా క్షితితలం బిష్టంబుగా వచ్చితిర్ †భారమెల్ల మాన్ప ప్రభుఁడవు- నొంటుచోటఁ గార్య మెంచుపుట్టు- పాపమెల్ల మాన్పు- ‡కుండమములు ద్రెళ్ళె- వెడవు కాలును దెగి పుడమిబడియె. కుండలములు ద్రెళ్లె.

క. నాయని మొనలనె యాతని, చాపున కతిఖిన్నుఁ డైన జనపతి కృపతో
నో వీరవర్తి జనకుని, కైవడి నిను బ్రోతు నిల్లు కడఁగకు మనివెన్. ౧౪౬

క. ఇది చాగెనుకొ అత్తె నీ, వనములకడ నుంచి నిల్లు వతిపోయిన న
త్పదమున కేగెద నరుపుట, మది జూడఁగ నిది మెతం డ్రీయున్నన గాదే.

ఉ. ఆకుల పాటుతోడ నసుభాకృతిమై యొక వేళ నైనఁ బోఁ
కాకుచు లేక పొద్దులకు నన్నులు పాఁవక పేరఁటంబులం
బోక తొలంగి పూఁతలును బువ్వలు దూరముగాఁగ నుండమై
యేకడఁ జేరిన న్విధవ కెట్లతె కాక †తరింపవచ్చునే ౧౪౭

క. చద్వియుఁ జావక తనలో, నెచ్చుచు నియమములు నింక విధవాత్వమున
న్నిచ్చలు మాఁడుటకంటెను, జచ్చుటకుట మేలు నతికి క్షితి మెచ్చంగన్.

క. పతి దుఃఖతుఁ డైనను దా, నతికుఃఖకా యుగుచు నూరి కతఁ డరిగినఁ బీ
డిత యగుచు నతఁడు నచ్చిన, ధృతితోడన నచ్చునది పతివ్రత చుమ్మీ. ౧౪౯

గీ. పుట్టలోని పాముఁ బట్టు గారడీకుండు, బలిమి వెకలఁ దిగియు వగిది నింతి
తోడఁ జచ్చి పతి యధోగతుఁ డైనఁ దా, నుద్ధరించి సౌఖ్యమొందుచుండు.

గీ. అతని కేమికొలఁత పతి హితంబునఁ బ్రాణ, మిచ్చినాఁడు దివికి నేగినాఁడు
రమణుఁడగుమనచట ‡రంభాదిసతులఁగూ, డ్రానక మున్న నన్నుఁ గూడ ననుపు.

గీ. ఉరక మాన్పి తేని నురివెట్టుకొని యొండె, గుండు గట్టి నీళ్ళఁ గూలి యొండె
విషము ద్రావి యొండె విడుతుఁ బ్రాణంబు లా, తగని చావుకీడు దగులు నిన్ను.

సీ. ¶అటుగాక పుణ్యమా నగ్నిప్రవేశంబు చేయింపు మాకీడు చెంద దిందు
నెన్న ముక్కోటియు నేఁబదిలక్షలు మానవు మేన రోమంబు లుండు
నన్ని యేఁడులు స్వర్గ మా ప్రాణనాయకుతోడ ననుగతయా సతి యనుభవించు
నీరువితాల నై విధవ నై యుండుట సముచితంబది గాను చాగనిమ్ము
తడయు నేల యనుచుఁ దనుఁ ప్రార్థించిన, మాటు పలుక లేక మనుజవిభుఁడు
కొంత యనుమతింప నాతలోఁ దజ్జను, లాయితంబు చేసి రార్తులగుచు.

చ. ధృతి మతిఁ బొంగి రాజునకు దీవన లిచ్చి నిజాధినాథు మే
నితమకలుం దదస్త్రములు నించి ఘృతప్లుత చందనేంధనా
న్వితమగు నగ్నికుండమున నింతి చెవ న్నవనీతపుత్రికా
కృతిఁ బడి యంతలోనఁ గరఁగెన్ జనులం దఱుఁ బ్రస్తుతింపఁగాన్. ౧౫౪

---

* ఆవీరభటుని చావునకై † చరింపవచ్చునే, ధరింపవచ్చునే, ధరింపవచ్చునే.
‡ రంభాదిసతులను గూడకుండ- రంభాదులను గూడుకొనక మున్నె- ¶ అటుగాన యుక్తమా.

వ. తదనంతరంబ. ౧౫౫

క. వసుధేశుఁడు వెఱఁగందఁగ, వెస నరిగయు వాలు ద్రిప్పు విలసిల్లఁగ నా
కసమున డిగి యాభీరుఁడు, కసుగందక వచ్చి తోఁటికై వడి నిలిచెన్. ౧౫౬

ఉ. ఒక్కఁడు నిన్న వచ్చి విన రొత్తులు మున్నుగ మన్నుతేనికిన్
క్రొక్కి సురప్రసూనముల మోహనమా నొకదండ యిచ్చి నే
నక్కడ కేగి దానవుల నందఱఁ ద్రోలినఁ జూచి మెచ్చుగా
నిక్కుసుమస్రజంబు దివిజేంద్రుఁడు నాకొసఁగెం బ్రియంబునన్. ౧౫౭

క. క్రమమున నయ్యింద్రుఁడు నా, కమరపదం బొసఁగి నిజసభాంతరమున ని
త్యము నుండఁగవలయుఁ గటుం, బముఁ దోడ్కొని రమ్మటంచుఁ బనిచె న్మగుడన్.

క. ఆకారణమునఁ గ్రమ్మఱ, నీకడ కరుదెంచినాఁడ నిఁక నేగద నే
నీకప్పగించి పోయిన, నాకోమలి నిచ్చి మగుడ నన్ననుపు నృపా. ౧౫౯

చ. అనవుడుఁ గొల్వులోని జను లందఱు మిక్కిలి చోద్యమందఁగా
మనుజవరుండు వాని కొకమాటయు నాడఁగ లావు లేక వి
న్నన యగుచున్న మంత్రులు మనంబున విస్మితులయ్యు వీరుఁడా
యనిమొన నీవు దీఱిన మృగాక్షియుఁ జిచ్చుఱికెం బ్రియంబునన్. ౧౬౦

మ. అనిన న్వారలఁ జూచి వాఁడు దివి నే నాదేవసంఘమ్ములు
న్ననుఁ జూడ న్రిపుసేనలం బఱపి మందారస్రజం బింద్రుఁ డ
న్ననగాఁ గైకొని వచ్చినాఁడ నిట నున్నాఁడ న్ననుం దీఱినాఁ
డనిన న్నెత్తురె రాచవారలకుఁ గల్లాడ న్మనం బొందునే. ౧౬౧

క. ప్రత్యక్షముగా నెదురను, సత్యము వలుకుదురు గాక చనువారు హితా
మాత్యులు నైమీరీతని, కృత్యము నడుపుదురు మిమ్ము గెలువం దరమే.

చ. అనుడు నిరుత్తరుం డగుచు నవ్వసుధేశుఁడు వానికంత నా
యనిమిషనాథునొండె మఱి యంతకునైనఁ గలంచి తెత్తు నేఁ
డని మది నిశ్చయించుకొని యాత్మహితుం డగు లెంకచేతి కాం
చనమయముష్టిరమ్య మగు శస్త్రిక యల్లన యందె నందినన్. ౧౬౩

క. ఆభీరుం డప్పుడె నిజభావము ప్రకటముగ నాత్మభామినితోడం
దా వైతాళికుఁ డగుచుం, గైవారము సేసె జనులు గడు వెఱఁగందన్.

క. నరనాథ నిన్ను నవుడవ, నర మడిగినవాఁడ నైంద్రజాలికురీతి
న్నరుల నణకించి నీచే, సిరి వొందం జోద్యమిట్లు చేసితి ననియెన్.

గీ. అనుచు వెలుఁగు పకుచు నవనీశుఁ డంతయు, నింద్రజాలమగుట యెఱిఁగియతని
గారవించి యెన్నికళ లభ్యసించితి, వన్ని నాకుఁ జెప్పు మనుచు నతఁడు.

గీ. పెక్కుఁద్య లెఱుఁగఁ బృథ్వీశ వినుఁ గొల్వ, నేర్తుఁ గొన్నికళలు నేర్తుఁ దొల్లి
వాని పేళ్లు వినఁగ వలయును జెప్పెద, దానవైన నన్నుఁ దద్జ్ఞుఁడనరె.

వ. కావున నవధరింపుము నాలుగు వేదంబులు ను శిక్షాదిషడంగంబులు ను స్మృతులు ను బురాణంబులు ను బూర్వోత్తరమీమాంసలును న్యాయవిస్తారంబులు ను నితిహాసంబులు ను వాస్తుశాస్త్రంబు ను శ్రౌతతంత్రంబు ను నాయుర్వేదంబును ధనుర్వేదంబును విషప్రతీకారంబును మంత్రప్రతీకారంబును గణితంబును మాంత్రికత్వంబును జలసూత్రంబును సంగీతంబును సాహిత్యంబును నుచితకృత్యంబును నాటకంబులుఁ గావ్యంబులు నలంకారంబులు నానాదేశభాషలు ను సకల లిపిపరిచయంబు ను దూరగమనంబును దూరశ్రవణంబును ధురంధరత్వంబును, వశ్యాకర్షణాది షట్కర్మంబులును వాహనారోహణ చాతురియు జలస్తంభన, శిలాస్తంభన, స్థల స్తంభన, అగ్నిస్తంభన, ఖడ్గ స్తంభన, వాయుస్తంభన, రసస్తంభన, శుక్ల స్తంభన, రక్తస్తంభనాదులును మహేంద్రజాలంబును, నష్టవస్తుసముద్ధరణంబును, జంతితార్థదానముష్టీకరణంబును బ్రియభాషణంబును నదృశ్యీకరణంబును నదృశ్యాకర్షణంబును గృషివాణిజ్యాదులును శక్తిత్రయంబును రత్నగర్భాది పరీక్షణంబును మనుష్యాది జీవపరిరక్షణంబును ద్యూతాదిఖేలనంబును యమనియమాద్యష్టాంగయోగంబును అష్టావధానంబును వైదికంబును లోకాచారంబు ను రతిరహస్యంబు ను వాద్యకౌశలంబు ను నాట్యంబును బరకాయప్రవేశంబును బరవంచనంబును, ఉపాయాపాయవివేకంబును వీరత్వంబును వాచకంబు ను గందుక కుక్కుటాండ జలపూర్ణభాండ చక్రభ్రమణంబు ను బహురూపనటనత్వంబును వేణుదండభ్రమణంబును రాజముఖ మృగముఖ స్త్రీముఖ చోరముఖ దిఙ్ముఖబంధనంబును మాలికప్రయోగంబు నాకారగుప్తియు భావజ్ఞానంబును గ్రామణికత్వంబును లేఖకత్వంబును బరిహాసంబును వాచాలకత్వంబును విష్వంపవృత్తియు సర్వజాతి శిల్పపరీక్షణంబును నానీచతుష్షష్టికళలయందును దేవరసాన్నిధ్యంబునం గొంత పరిచితుండ ననిన.*

క. భూవల్లభుఁ డాతని వి, ద్యావిజ్ఞానంబు మెచ్చి తనలోపల నం
భావింపఁ దలంచునెడన్, దౌవారికుఁ డేగుదెంచి తగ నిట్లనియెన్.

---

*ఈవచనంబులోని చతుష్షష్టికళలును - ప్రతిలోకవిధముగా మార్పఁబడినవి, సంఖ్య హెచ్చినది.

క. ఓనరనాయక తనుకుం, బూనిక ఫలియింపఁ బాండ్యభూపతిమంత్రుల్
కానుకలు గొంచు దేవరఁ, గానం జనుదెంచివారు కడు వినయమునన్. ౧౨౦
గీ. అనిన వారిఁ దోడికొనిరమ్ము నావుడు, మగిడి యేగి యచటిమంత్రివరుల
వారిఁ దోడుకొనుచు వచ్చి దర్శింపించెఁ, గనకరత్నచయము మునుముగాఁగ.
సీ. ఆమంత్రివరులు సాష్టాంగంబుగా మ్రొక్కి నిలిచి ముందరఁ గరంబులు మొగిడ్చి
జనలోకనాయక యెనిమిదికోట్లు దీనారముల్ *నూర్వురు వారసతులు
తొంబదిమూఁడు మత్యంబులు †కావళ్లు సేఁబదిమత్తకరీంద్రములును
మున్నూఱు జవనాశ్వములును గప్పంబుగాఁ బాండ్యభూపాలుండు పంపెనీకు
నవధరించి దండయాత్ర యక్కడమాని, యతని గావవలయు ననుచు మ్రొక్కి
‡యున్నఁ గరుణఁజూచి యుర్వీశ్వరుండును, మోద మడర వారి నాదరించి.
ఉ. అర్థులు గోష్ఠి§చేయు సమయంబున వచ్చిన దర్శనంబు న
య్యర్థుల కిచ్చె నేని ప్రభు వాతఁడె కావున విద్యవాని కా
యర్థము ముత్తియంబులు నవాంగనలుం గరులున్ హయంబులుం
బార్థివుఁ డిచ్చి పుచ్చెఁ దను బాండ్యనిమంత్రులు ప్రస్తుతింపఁగన్. ౧౨౩
క. అట్టిమహోదారుఁడు తన, పట్టణమున కేగి రాయబారులఁ గృపఁ జే
పట్టి సిరి నెగడెఁ గావున, నిట్టిగుణము లేక మెక్క నితరులతరమే. ౧౨౪
క. అనవుడు భోజుండును నె, మ్మనమున నవ్వి క మూర్ఖు మహనీయము తా
గానములు గొనియాడుచు ని, గ్గనయఁగ నాసాంపుదక్కి యింటికిఁ బోయెన్.
శా. శృంగారాధిపతిత్వసంజనితలక్ష్మీసంగతాంగు న్నియ
ద్గంగాధారణపాదపద్మునిఁ ద్రిలోకవ్యాపకుం గోపరూ
పాంగీకారకృతార్థితప్రజకురంగాక్షీమనోరంగునిన్
సంగీతప్రియు సామవేదమయుఁ గంసధ్వంసి విశ్వంభరున్. ౧౨౬
శా. గంగాతుంగతరంగసంగతజటాకల్పాయమానాకృతిం
ద్వంగద్భోగభుజంగరాజఫణరత్నజ్యోతిరుద్దీప్తసా
రంగాంకద్యుతిధౌతరాజతగిరిం ద్రస్థానరంగస్థలీ
రంగద్భృంగిరిటిప్రసంగసుఖపారంపర్యధుర్యున్ శివున్. ౧౨౭
మాలిని. శశధరశకలాంకా స్తనసోనిష్కళంకా
విశదగిరినివాసీ [1]విశ్వబాధానిరాసీ

---

*లయశతులు నూటయిరువురు †కొప్పెరలు- ‡విన్నవించుచుండయును విని యవనీపతి §చేయు
పిడలందున- చేయుబెడ నప్పుని [1]విశ్వబోధానురాశి.

దశముఖవరదాతా దైత్యహింసావిధాతా
పశుపతిహారిరూపా ప్రాజ్యపూజ్యఃస్వరూపా ! ౧౭౮

గద్యము. ఇది రాయగజగంధవారణవైరిమండలిక భేకఫణీంద్ర వీరఘోట్టవిభాళ కళింగదేశనిర్ధూమధామ త్యాగనాగార్జున కర్ణాటద్రవిళాంధ్ర మహారాష్ట్ర భూపాలరూప నూపురసుందరచరణారవింద సనదప్రోలిపురవరాధీశ్వర వెలనాటిపృథ్వీశ్వర రాజ్యసముద్ధరణ శ్రీకొఱవి వెన్నయామాత్య పౌత్ర హరితసగోత్రపవిత్ర సకలసుకవిమిత్ర కసువరాజతనూజ గోపరాజప్రణీతంబైన సింహాసనద్వాత్రింశికయను కావ్యంబునందు సాహసాంకుని సాహసోపకారంబులును విటవంచనివంచకత్వంబును కర్పూరాంగునిశాపమోక్షణంబును విక్రమార్కునౌదార్యంబు నన్నది యేకాదశాశ్వాసము.

శ్రీరస్తు.

సింహాసనద్వాత్రింశిక.

—॥ ద్వాదశాశ్వాసము. ॥—

క. శ్రీపరిరంభణసమయ, ప్రాపితనవకుంకుమాంకభాసురనిజదే
హాళికమిళితసాంద్రనీరద, రూపు న్సురవిమతనిహితకోపాటోపున్. ౧

చ. హృదయమునం దలంచి ధరణీశుఁడు క్రమ్మఱ నొక్క వేళ నా
త్రిదశవరాసనంబున కతిప్రమదాస్పద మైనరాజ్యసం
పద నరుదేరఁగా నతని భావము గన్గొని యుల్ల సవ్వచుం
దదనుమతంబు మాన్పి విదితంబుగ నచ్చటిబొమ్మ యి ట్లనున్. ౨

—॥ ముప్పదియొకటవబొమ్మకథ ॥—

క. ముప్పదిమాఱులు క్రమ్మఱి యప్పుడ చనుదెంచినాఁడ వాతనికథ లి
ట్లొప్పఁగదా యిఁకనొకకథ, చెప్పెద నీచేత నీకుఁ జెల్లదు చుమ్మీ. 3

ఉ. సజ్జనరక్షణోన్నతవిశాలభుజాయుగళుండు సర్వసం
పజ్జితకిన్నరేశ్వరుఁ డపారభటోద్భటవైరిమేదినీ
భృజ్జలజక్షపాకరుఁడు భీమబలాఢ్యుఁడు విక్రమార్కుఁ డా
యుజ్జయినీపురంబున గుణోర్జితుఁడై ధర యేలుచుండఁగన్. ౪

క. జననుతుఁడు క్షాంతిశీలుం, డనఁగా నొకభిక్షుకుండు హరిమూర్తికిఁ దా
నెనయగు భూవల్లభునిం, గనుఁగొనఁ జనుదెంచి ఫలము కానుక యిచ్చెన్.

క. ఇచ్చినఁ గైకొని నృపుఁ డిటు, వచ్చేయుం డనుచు గారవించుచు నతనిన్
సచ్చరితుఁ డనుచు నాసన, మిచ్చి యుచితగోష్ఠి జరపి యెలమిని ననిపెన్.

వ. ఇ ట్లనిపిన తదనంతరంబున- ౭

గీ. ఆఫలంబు తనగృహాధ్యక్షు చేతికి, నిచ్చి లేచి లోనికేగ విభుఁడు
మఱియు నాతపస్వి మఱునాఁడు క్రొత్తగా, నొక్కపండు దెచ్చి యొసఁగెఁ బతికి. ౮

శా. ఆపండు న్నృపుఁ డట్లు పుచ్చుకొని భాండాగారిచే నిచ్చి ని
ర్లేపార న్ఫలహస్తుఁడై యవసరం బీక్షించుచు న్భిక్షుకుం
*డేప్రొద్దుం గవితావిలాసమున నశ్లేందుప్రతీకాశుఁ డా
క్ష్మాపాలుం గొలువంగ నమ్మె దశవర్షంబు ల్వినోదంబుగన్. ౯

---

* దేహారం గనరానిశేషమున లంకేశప్రతీకాశుఁడై.

చ. అటు లొకనాఁడు క్రొత్తఫల మొకఁడు దెచ్చినఁ బెంచినట్టి మ
ర్కటమున కిచ్చె నాకపియుఁ గైకొని యూర్ధ్వుని చూచి మెచ్చుచుం
గటుకనఁ బండులం గొఱుకఁగా నొకరత్నము గింజమాడ్కి ముం
దటఁ బడియె న్నిజప్రభలఁ దన్గృహమంటప మస్తువన్నెగాన్. ౧౦

సీ. ఆరత్న మీక్షించి యాశ్చర్యమున విభుఁ డట గృహాధ్యక్షుఁడై నట్టి లెంకఁ
బిలిపించి యిన్నాళ్ళఫలములు దెచ్చిన్న వరిగి మాణిక్యంబు లైనవాని
నన్నిటిఁ దెచ్చిన *నాదాఁపుటకు మెచ్చి వానికి వరి యిచ్చి వరుసఁ బిదప
శాంతిశీలుం డటు చనుదెంచుటయుఁ జూచి యనఘ నీకిట్టి యనర్ఘమణులు
నాకు నిచ్చి యేమి నాయొద్దఁ గైకొనఁ, దలఁచినాఁడ విపుడు విలువఁ జూడ
నొక్కరత్నమునకు నుర్వియంతయుఁ జాల, దిన్నిరత్నములకు నెద్ది యిత్తు. ౧౧

క. అనవుఁడు నాభిక్షుకుఁ డో, జననాయక దీపికంబు సమధికగుణమహా
వనిగలదు గాన వచ్చితి, ననఘుఁడ వభయుఁడవు సాహసాంకుఁడవగుటన్.

చ. క్షితివర నాప్రియంబు విను కృష్ణచతుర్దశినాఁటిరాత్రి యు
న్నత మగుమఱ్ఱిక్రింద మసనంబున నున్న పిశాచపంక్తి స
న్నుతు లొనరించి హోమము మనోరథసిద్ధికిఁ జేయువాఁడ నే
కతమున నీవు నచ్చుటికిఁ గ్రక్కున రక్షకు నాకుఁ దోడ్పడన్. ౧౩

చ. అనవుడు నింతకాలము ప్రయాస మిదేటికి నాఁడె చెప్పినం
బనివిననే యడంచి యొక బ్రహ్మముఁ జేసితి నేఁడు నీవు చె
ప్పిన సమయంబు దప్పక యభీష్టము నీకొనగూర్ప వచ్చెదం
జనుమని వీడుకొల్పి నృపచంద్రుఁడు మానస ముత్సహింపఁగన్. ౧౪

వ. అంతఁ గృష్ణచతుర్దశి వచ్చినం దద్రాత్రి సమయంబున. ౧౫

క. నీలాంకితభూషణములు, నీలాగురులేపనములు నీలాంబరముల్
నీలోత్పలములు నిజదే, హాలంకారములు గాఁగ నతఁ డొప్పెండున్. ౧౬

సీ. కరవాలహస్తుఁడై పురము వెల్వడి వీరభావంబుతోఁ బూర్వభాగమునను
డాకినీచండతాండవసముద్దండంబు ఘూకఘూత్కారాదిఘోరపదము
సంహృతశవదాహసమయసముజ్జ్వలచ్చటచటధ్వనివహ్నిసంకులంబు
సకుటుంబవృద్ధజంబుకభీషణాక్రోశసంతతబధిరితాశాంతరంబు

---

*నాదాఁపురమునకు మెచ్చినదానికి వరి యిచ్చి శివస.

కర్పరాస్థిశూలకంకాళవృకపాల, దారుణంబు భూతకారణంబు
నాగభయరసంబునకు నాస్పదం బైన, యాశ్మశానభూమి కరిగి యచట.

క. వటతరువుక్రింద నవలో, త్కటమగు గుండంబుపొంతఁ దపసిం గని యే
మట పనివంపుము నాపుకు, ఘటభావముఁ బొగడి కార్యపరుఁడై యతఁడున్.

వ. ఇచటికిఁ గ్రోశమాత్రమున నొక్కశింశుపావృక్షం బున్నది యందు విలగ్నుం
డగు బేతాళుఁ డున్నవాఁ డతనిం గొంచు రమ్మతండు మానంబునం గాని
రాఁ డని పంచిన నట చని యనేకవిహంగభుజంగ పిశాచ బ్రహ్మరాక్షస
నతతనివాసం బగు నమ్మహామహీరుహంబు డగ్గఱి తదీయశాఖావలగ్నావన
తచరణుండు నవలంబమానహస్తుండు నధోముఖుండు నగు నాభూత
ప్రముఖుం జూచి. ౧౯

సీ. తరువెక్కి కాళ్లంతగు లూడ్చ్వంతలోఁ జేతులుపట్టినం జేతు లూడ్చి
మఱియుఁ గాళ్లు బట్టి మొఱవెట్ట నాతని మెడమీఁద నిడుకొని పుడమి కుఱికి
బంటున కుచిత మా పనికిఁ బంపక భిక్షుకుండు పీనుఁగుమోవఁగోరి పనిచె
ననిదూఱఁగాఁ బిశాచాగ్రేసరుఁడు మీఁదికెగసి యెప్పటియట్ల తగిలియుండె
భూవరుండు మోసపోయితి నని తాను, మీఁది కేగి వీఁపుమీఁదఁ బెట్టి
కొనుచు డిగ్గి యేమియు ను బల్లనోడుచుఁ, గదలివచ్చెఁ గార్యగౌరవమున.

క. ఆయెడ బేతాళుఁడు జన, నాయకుఁ బరికించి వేఁడి నరవర భార
వ్యాయామము మఱది సుఖో, పాయంబునఁ దెరువు జరుగునని కథఁ జెప్పెన్.

వ. అది యెట్లనిన. ౨౩

గీ. అఖిలలోకవిదిత మైన కాశీపురంబునఁ బ్రతాపముకుటుఁ డనఁగ రాజు
కలఁడు వాని కిష్టకాంత సోమప్రభ, యనఁగఁ గలదు పేరు సార్థముగను.

క. ఆదంపతులకు సుతుఁడు ప్ర, మోదాకృతిఁ బుట్టి వజ్రముకుటుఁ డనంగా
మేదినిఁ బరఁగుచు నెన్నఁగ, శ్రీదనరారంగ మరుని చెలువు వహించెన్. ౨౪

క. ఆరాజసుతుఁడు బుద్ధిశ, రీరుండను మంత్రిసుతుఁడు ప్రియసఖుఁడుగ నా
నారూపవినోదముల వి, హారంబులు సలుపుచు స్నేహావ్యసనుం డై. ౨౫

ఉ. ఇష్టసఖుండుఁ దా నడవి కేగి మృగంబుల వేటలాడుచుం
గ్లిష్టశరీరుఁడై కొలని కేగ జలార్థము చేరి కన్యకా
సృష్టికి నాద్యలో యనెడు చెల్వలు*గొల్వఁగఁ దారకాంతర
స్పష్టహిమాంశురేఖ కిది సాటియనం బొడఁగాంచె నొక్కతెన్. ౨౬

*గొల్వఁగ నొప్పుచుం గళా, స్పష్టహిమాంశురేఖకిది సాటియనంగ కొమ్మఁ గన్గొనెన్.

చ. అనువుగ బాహులోచనకుచాస్యకళల్ గొనివచ్చినారు తెం
డని విని దానవచక్రవర్తినాథుడు నీళ్ళకు ముంచి వచ్చి శో
ధన మొనరించి చేకొను విధంబున నంబురుహాకరంబు పొం
*తను విహరించు బాలికయు ధారుణినాథతనూజుఁ జూచిరన్. ౨౮

క. ఇరువురచూపుల మదనుఁడు, శరములుగాఁ జేసి పులకసముదయ మొదవన్
నరి నయ్యిరువురమనములఁ, గరఁగించెం బ్రేమరసము గడలుకొనంగన్.

ఉ. అంబురుహాక్షి యప్పుడు ప్రియంబున నొఁదలగల్వ పూవుఁ గ
ర్ణంబునఁ జేర్చి, దంతశిఖరంబుల ఘట్టనచేసి, పాదప
ద్మంబునఁ బెట్టి, వక్షమున దాచి, మనోగతి లక్షణంబు వ
క్త్రంబునఁ దోఁపకుండఁ, జెలికత్తెలు గొల్వఁగ నేగె నూరికిన్. ౨౯

క. ఇటనాతుఁడు నవ్వుచు, కుటుంకు ప్రియసఖునకు దన్నుఁ గొల్వఁగఁ బురికా
దట నరుదెంచియు నొకచో, గట నుండెం దెలియరాని †కనుబేటమునన్.

వ. ఇట్లా కన్నియ నాయుగ్రామ జన్మప్రేమాతిశయంబు లెఱుంగమి మిగులఁ బొగు
లుచు దాని తగులు పగల నొగులుచున్న రాజకుమారుం దెలుపకుండుట
బుద్ధిగాదని బుద్ధిశరీరుండు డగ్గఱి నీ కింతచింత యేల విను మాకోమలి తల
మీఁది యుత్పలంబు కర్ణంబునం జేర్చుకొనుట కర్ణోత్పలుం డనురాజుగలఁ,
డది దంతఘట్టితంబు సేయుట దంతఘట్టకుం డనం దన్మంత్రి గలం, డది పద
పద్మంబున మోపుటం బేరు పద్మావతి యగు, నది హృదయంబున నత్తుట
నీవ హృదయేశ్వరుండ, వని సూచించె నప్పుడే నిశ్చయించితి నాకర్ణోత్ప
లుండు ‡కుంతలదేశం బేలుచుండు నని వింటిమి. ౩౦

ఉ. ఆతనిమంత్రికూఁతు ధవదంగనగా నొనరించువాఁడ ర
మ్మా తలపోఁత లేల యని మానవనాథతనూజుఁ గొంచు న
న్వీతనిగూఢ వేషముల నేగుచుఁ ¶గొంతలకంబు చేరి మా
[1]గ్గాతిథివృత్తి నొక్కతె గృహంబున నిల్చి యనుక్రమంబునన్. ౩౧

సీ. ఈపురం బేలురా జెవ్వఁ డాతని మంత్రి యెవ్వఁ డాతనికూఁతు రెవ్వరొక్కొ
యింతయు నెఱుఁగుదువే యని యడిగిన నుర్వీశ్వరుండు కర్ణోత్పలుండు
తన్మంత్రివర్యుండు దంతఘట్టకుఁడు తత్తనయ పద్మావతి యనఁగఁ గలదు
దానికి నే నిష్టదాసినై వర్తింతు నని యది చెప్పిన నాత్మఁ బొంగి

---

*తనిలిచియున్న బాలికయు. †కనుజతేనమునన్ ‡కళింగదేశం ¶నేనికళింగపురంబుసొచ్చి
[1]గ్గాతురవృత్తి.

మంత్రిపుత్త్రుఁడు తనమాట నెక్కువమైన, నతని నూఱడించి యదియ యటకు
దూతిగాఁగ మొదలుదొరకొని తమరాక, చెప్పి పుచ్చి రపుడు చెలియకడకు.

క. అది చని యొక రాకొమరుఁడు, సుదతీ నీతలఁ బెఱింగి † సుగుణత యొందం
గదియఁ జనుదెంచి సమ్మద, మొదవఁగ నాయింట పిడిసి యున్నాఁ డనినన్.

వ. అది విని గూఢభావం బేర్పడకుండ దానిని భర్జించి రోషమిషంబునం గర్పూ
ర మలయజ సాంద్రంబు లగు రెండుచేతుల దాని రెండుచెక్కులం దనపది
వ్రేళ్లు నంట వ్రేసిన నది ఖిన్నవదనయై తిరిగి చనుదెంచి తత్కృతావమానంబు
సూపిన నారాకొమరుం డింక నాశ లే దని యున్న రనినం దత్సహచరుం
డగు బుద్ధిశరీరుం డి ట్లనియె. ౩౬

సీ. చింతింప కిఁక దీని చెక్కిళ్లఁ దెల్లసి పదిరేఖలుగ వ్రేసి పంపు టరయ
నిది శుక్లపక్ష మీపదిదినంబులుఁ బుచ్చి ర మ్మని చెప్పుట నమ్ము మనుచుఁ
దెలిపి యీపదిదినంబులుఁ బుచ్చి యాదాసిఁ బ్రార్థించి మెప్పటియట్ల పనుప
నది తొంటిక్రియ మాటలాడఁగాఁ గుంకుమనూనెడి నఖిఁ బిల్చినోటిమీఁద
దీని నడుపు మనుచుఁ దెగి మూఁడువ్రేళ్లు వ్రే, యించి వెడలనడిచె వంచనమున
మగిడివచ్చి కుంకుమద్రవాంకితము లౌ, వ్రేళ్లు సూపె నది యభీష్టమమర. ౩౭

గీ. చూచి యాసలేమిఁ ‡ జూకురుఁ బొందుచు, చచ్చుటొప్పు ననుచు నెచ్చనూర్పు
వజ్రముకుటుఁ బొగల వలదని తెన్నఖుఁ, డాసగలుగఁ దెలిపి దాసిఁ బిలిచి.

వ. ఆకన్నియ రజస్వలయై యుండుంబోలుఁ గావున నెల్లిగా నిమూఁడు వ్రేళ్లు
వ్రేయించి తొలంచె నిమూఁడు దినంబులుం గడపి యింక నొక్కతోయంబె
యరుగవలయు నని వేఁడుకొనిన నది యుం గ్రమంబున నాలుగవనాఁడు
కన్యకాసౌధంబునకుం జని మగిడి వచ్చి. ౩౮

మ. నగుమోమొప్పఁగ నేఁటిమాట వినుచు న్నన్నాదరింపంగ నే
నుఁగు తద్వారి మదించి కంబము వెస న్నుగ్గాడి యేతెంచిన
న్నాగనాల న్విడలంగ రా డనుచు నంభోజాక్షి పీఠంబుపై
డిగజాఱి న్ననుఁ బ్రాఁటఁ గట్టి విడిచెన్ డెందంబు బిట్టుల్లఁగన్. ౩౯

క. అనవుడు తన్నారంబునఁ, జనుదెమ్మను టయ్యె ననుచు జనపతిసుతునిం
గొనిచని యాపీఠముపై, నసిపెనతిప నీఁదివార లటు చేఁదుకొనన్. ౪౦

† సుందర మెండవిత్ - సుగుణతనమునన్. ‡ సుశిక్కుచుఁ బొక్కుచు.

శా. అసాధాంతరసీమ రత్నమయపర్యంకంబుపై నుండి త
ద్దాసీలోకకృతోపచారుఁ డగుచుం దాంబూల పుష్పాదు లు
ల్లాసం బంది చెలంగి కైకొనుచు బాల న్నిగ్గుదేఱం బరీ
హాసోక్తిం బఠికించి రాకొమరుఁ డేకాంతంబునం బ్రోడయై. ౪౧

క. తలఁపునకుం బొంగుచు నగ్గల మగు తిమకమున బాలఁ గౌఁగిట నిడి పైఁ
బులకలు మొలవఁగ దలకొని, చులుకగ రతిసుఖముచవులు చూపుచుఁ గవసెన్.

ఉ. ఈగతిఁ బెక్కువాళ్ళు సుఖయించుచు నుండి విదేశభూమిలో
నేగతి నున్నవాఁడొ తన యిష్టసఖుం డని యిచ్చలోనఁ జిం
తాగతుఁ డైన దీనికిఁ గతం బిట నేటిది చెప్పు మన్న నా
త్మాగమనంబుఁ దన్మతియు నాతని యున్కియుఁ జెప్పెనేర్పడన్. ౪౩

క. అది విని నీకాపుఁడు నా, హృదయస్థితి యెఱుఁగు జాణఁ డీక్రియ దాసీ
సదనమున నొగులుచుండఁగ, నది యేలా చెప్ప వాతఁ డాప్తుఁడు గాఁడా.

క. అతనికి విం దొనరింతం, జతురుఁడు నను మెచ్చుఁ బాయసముఁ బక్వాన్నా
న్వితముగ ఘృతముం గొనిచని, యతిముదమునఁ బెట్టి యింటికి రు దెమ్మనుచున్.

సీ. అపదార్థములు రయమ్మున సమకూర్చి యారాత్రా డువెంటనే యనుప నతఁడు
చని దాసిగృహమునఁ దనయిష్టసఖుఁ గాంచి బాలిక యిదె విందు కని చెనినన
సకట నాయున్కిఁ జెప్పక యుండవైతివి తిమమీఁది చిత్తంబు దరలుఁ గాన
పతు లిష్టుచెలికాని సైతు రె నాకును విషము వె ట్టెడి దొడ్డ విందువని చెఁ
జూడుమనుచునతఁడు శునకంబునకుఁ బెట్టె, నదియుఁ దినుటతోడ నాయువనిఁ గూలె
నెదిరివారిచిత్త మెఱిఁగి వర్తించెదు, వారికేల కీడు వచ్చు నరక. ౪౬

వ. ఇట్లు దృష్టాంతంబు చూపి నీవింక గూఢంబున నేగి యతనికి భోజనంబు
వెట్టితి నవి చెప్పి మధుపానమత్త యగు నమ్మత్తకాశినికి లోఁదొడ గోరు
నాట మూఁడు పోటులు వరుసం బొడిచి పాదభూషణమ్ము గొని రమ్మితఁ
గార్యంబు చూచుకొందమని యనిపిన నతండు నని యాక్రమం బొనరించి
యందియఁ గొని వచ్చిన. ౪౭

శా. అక్కడ మాని తత్పురి యుపాంతమున స్మశానంబులోన నొ
రక్కుఁడు మీనవాథుఁడు ధరం జరియించుచు విశ్రమార్థ మై
యిక్కడ నిల్చినారో యన నిద్దఱు నుద్ధతి సిద్ధవేషు లై
యొక్కమఠంబు గట్టుకొని యుండిరి శూలము కేలఁ గ్రాలఁగన్. ౪౮

కడు శ్రీగిరిమహిమ గణుతింపలేకను శేషాహి పాతాళసీమనుండె
నిట్టివారికిఁ దెలియనిగట్టు గుట్టు, పట్టి వర్ణింప వశమానె ప్రాకృతులకు, రా॥
శ్రీపర్వతము మోవఁ జిల్వతేనికి భారమై తలల్వంచెను భీతుఁడగుచుఁ
బర్వతమ్మునుమోయ భారమై భూకాంత మృత్తురూపమును దాల్చె నృపుల మెడలి
పర్వతేంద్రుని మోవ భారమై కమఠంబు పెఁపుచెక్కలుగట్టి విసుగుచుండెఁ
బర్వతేంద్రుని మోవ భారమై దిక్కరులాదంచలోద్ధతి నంటియుండె
నెంతభారంబొ తలిదండ్రులెట్లుగనిరొ, మొంచఁ దద్వస్త్రుపచేఁ గాదె యిట్టిబలము॥
ఈపర్వతముపాటి యిల మేరువెట్లగు విల్లని వంచిన వెల్తియుండ
నీపర్వతముపాటి యిలఁ గ్రౌంచమెట్లగుఁ గ్రౌంచంబు గుహలిచేఁ జించఁబడిమె
నీపర్వతముపాటి యిల వింధ్యాద్రియే వింధ్యాద్రి ఘటజుచే వినతమయ్యె
నీపర్వతముపాటి యిల మందరాద్రియే వైశాఖమై వార్ధి వరవఁబడిమె
నేమి పర్వతసాదృశ్య మీనగావిఁ, గానరాదింక నేనిట్లుగణుతిసేతు, రామ॥
శ్రీపర్వతంబని చింతించినఁ జాలు మనికిఁ గామధేనువు నింటికాఁపుగాదె
శ్రీపర్వతునిజూడఁ జెలఁగ కడు గిరునంతఁ బాపసంతతియు విచ్చి పాటిపోదె
శ్రీపర్వతేశ్వరశిఖరంబుఁ జూచిన వికట జన్మంబయు - నెలయు ధాత్రిఁ
బర్వతేశ్వరచిహ్నఁ బరికించి శరణన్నఁ బ్రహ్మదులుగారె భానుకముగ
నట్టిపర్వతవరుఁడు నన్నధికకృపను, వైభవోపేతుఁ జేయును వసుధలోన॥
ఆదికాలమునాఁడు హరుఁడు కొలువుదీర్చి యుండంగ నంబిక యుబ్బుమదిని
హరుఁడెఱుంగకయుండ హరునేత్రములుమూయ నానందజలములు వపుడు గ్రమ్మెఁ
బది వేళ్ల నెంబడిఁ బదిబిందువులు రాలఁ బదివిధంబులనవి పరఁగఁ బుట్టె
హరివిధి వజ్రియు హరునిఁ బ్రార్థింపంగ మూఁడులోకములందు మూఁడు నదుల
నుండ వరమిచ్చె నీశ్వరుం డొప్పుమిగుల, నట్టివిధ మెన్న జాలరీ యవనిలోన॥
విష్ణుపద మనంతవిఖ్యాతిఁ గాంచెను వ్యోమకేశుఁడుగాఁడె సోముఁ డరయ
నామహాదేవోత్తమాంగసంభవగంగ విష్ణుపదోద్భవవిఖ్యాతిఁ జెందెఁ
బామరులాపకపథయని తెలియక హరిపదసంభవ యనితలంతు
రీయర్థ మిట్లుండు నిదిగాన రెవ్వరు భ్రష్టులై నరకకూపంబులోన
మగ్నులగుచును దేజోవిభగ్నులగుచుఁ, జెడిరి ప్రజ్ఞావిహీనతజీర్ణయశులు, రా॥
తనచేయుధర్మంబు తనపాలి ధర్మమై కాచి రక్షించును గరుణతోడ
సత్యంబు కైవల్యసత్ర మబ్బఁగఁ జేయు శాంతమే భూషణచయము తనకుఁ

పరహితంబె శత్రుపటిమకు వాకట్టు పరఁగ జ్ఞానము పాపవార్ధికట్టు
కరుణారసంబె పో కామితఫలదాయి మఱియు సదాచారంబె ముక్తిత్రోవ
నిరుపమానందవైరాగ్యనిధికి సౌఖ్య,ముబ్బుఁగా కన్యలకుఁగల్గు టనియుఁగల్గ
రామలింగార్యసోమ సద్రాజసోమ, శరణు శ్రీగిరిమల్లేశ శాంకరీశ. ౪౦
విమలగుణంబులే విఖ్యాతి జగతిలో నింపుయోగం బిచ్చు నీతిపథము
పూర్ణవిద్యలు రాజపూజ్యుని గావించు గురుభక్తి విజ్ఞానగుణము నిచ్చు
సజ్జనసంగతి సన్మాన్యుఁ గావించుఁ గరుణగల్గుట ధర్మకారణంబు
సరసవాక్యంబులు సకితుల వలపించు సత్కీర్తిని ద,రయే హానిదెచ్చు
సరసులగువారు సత్పథసరణిఁదెలిసి, భువినివర్తింతు రార్యాధి పూజ్యులగుచు॥
సకలసద్గుణధైర్యసంపన్నవరునకు సకలదురాచారసతినిగూర్చు
సౌందర్యనిధవలక్షణశాలి నాతికిఁ గడుఁ గురూపిని భర్తగా నొనర్చు
నిఖిలధర్మజ్ఞాన నిష్ణమౌదారుని ధనహీనుఁగాఁజేసి తాల్మియణఁచు
ధర్మశూన్యతనొంది తగుదుష్టునకుఁ జాల ధనము గల్గఁగఁజేసి ఘనునిఁజేయుఁ
గమలగర్భుఁడు నీవిధి కరుణమాలి, జరుపుచున్నాఁడు నీకృపగనపవలయు॥
ఐశ్వర్యపరునకు ననుకూలసతిరాదు సతిగల్గఁ దనయులు సబ్బరందు
సతిసుతుల్గలిగిన సతిదరిద్రుం డౌను ధనవంతుఁడైనను దగులు వ్యాధి
రోగహీనుండైనఁ ద్రాగగంజియు లేదు గం జున్న సుగుణంబు గుంజిపోవు
సుగుణంబు గల్గినఁ జూడ నాయువు లేదు నాయువుగల్గిన నతఁ డన దగు
గాన విధి యిట్లు కల్పించెఁగరుణమాలి, కాచిరక్షింపభవదీయకరుణగాదె॥
తనయులపై కూర్మి తల్లిదండ్రులపైని గల్గనేర దదేమి కారణంబు
ఆలిపైఁ దనకున్న యనురక్తి కొంతైన నతిథిగణంబుపై నలర దేమి
విత్తార్జనంబుపై వెలసినతనపేక్ష ధర్మమార్గమునందుఁ దగులదేమి
తనవారిపైనున్న దాక్షిణ్యభావంబు భువి జీవకోటిపైఁ బొలయదేమి
తివిరిజీవులు నింద్రియాధీనులయ్యుఁ, దావకీయాంఘ్రిపద్మము ల్దలఁపరేమి॥
అతిలోభులను భిక్ష మడుగఁ బోవఁగరాదు సన్యాయవిత్తంబు నంటరాదు
చనువుమాలినవానిఁ జంకనెత్తుకొరాదు చెడి యత్తవారింటఁ జేరరాదు
తనదుసొమ్మొకరింట దాఁచఁబెట్టఁగరాదు తనకీర్తి తనుదానె తలఁపరాదు
వలవని సతిఁజూచి వలచి సక్కఁగరాదు పిలువని పనులను మెలఁగరాదు
చెడుదురీగతినడచెడుపుడమిజనులు, అమృతగుణరంగ ధవ్యజటాస్థగంగ, రా॥

గుణమెఱుంగని రాజుఁ గొల్వఁబోవఁగరాదు గుఱుతెఱుంగని చెలిఁ గూడరాదు
కలఁత జరుగుచోటఁ గనుసిల్వఁగారాదు నలఁత వేళల నతి నంటరాదు
కలుద్రావువానితోఁ గలహింపఁగారాదు పలుమాఱు బొంకులు పల్కరాదు
పఙ్వంగ వాస్త్రంబు సల్పుచుండఁగరాదు కోమటిసాక్షిగాఁ గోరరాదు
పరనమైనట్టి సత్పథసరణిదెలిసి, నడచిరేనియు భాగ్యముల్పడయుటరుదె॥
విత్తహీనుల కూరిగుత్తకుఁ బోరాదు పొత్తులకృషికిని హత్తరాదు
అండగన్పడ నూరనుండఁగోరఁగరాదు హితు విరోధిని జేయ హితముగాదు
సర్పంబుతోఁ జెల్మి సల్పుచుండఁగరాదు కొండెవోరులదండ నుండరాదు
అడుగ నిచ్చుచు వేళ నాశకుఁ బోరాదు నల్పునితో హాస్య మాడరాదు
హర భవత్పదాంభోజము లాశ్రయించి, ముక్తిగన లేకమూర్ఖతమునుఁగరాదు॥
భూమి నాదని సర్వభూపతుల్పలుకంగ ధరణీపతులఁ జూచి ధాత్రి నవ్వుఁ
దండ్రి పుత్రుని నెత్తి తగముద్దులాడఁగా జారకామిని నవ్వు సరసగరిమ
ధనవంతుఁడయ్యును ధర్మశూన్యతనొందు నరునివర్తనఁ జూచి నవ్వు ధనము
కొన్నిచ్చిరణములో వెసఁబాఱుబంటునుజూచి మృత్యువు నవ్వుఁజోద్యముగను
దుష్టవర్తన నడిచెడిధూర్తుఁ జూచి, దండి యేప్రొద్దుఁదలయూఁచితనరసవ్వు॥
వక్రలాకులు మెక్కి నక్కపోతునకేల చక్కనివనితకు జడత యేల
యంధున కందంబు నదియేల చూడఁగాఁ జెవిటికి గానంబు చెల్వదేల
మూర్ఖున కేటికి ముక్తిపదంబులు ధర్మశూన్యుల కేల దానగుణము
కఠినచిత్తున కేల కారుణ్యరసములు కులట పత్యాజ్ఞలఁ గుదురుటెట్లు
పరమఋషులకు సంసారభారమేల, భక్తి మిముఁగొల్చువారికి భయముదేల॥
పాముకూనకుఁ బాలు పరఁగంగఁ బోసిన విషగుణం బెడలునే వీసమైన
వేఁపచెట్టుకుఁ దేనె వేయేండ్లుపోసిన చిఱుగునే తనచేఁదు వీసమైన
బుద్ధిహీనుని కెంత బోధగావించిన విజ్ఞానివిధముగా వినుటయెట్లు
జారను బతి యెంత చక్కఁగా బోధింప తనవృత్తి విడుచునే ధాత్రియందుఁ
గానభగవంతునినుఁగొల్చికరుణవడయు, జీవి యమమందిరంబునఁ జేరుటెట్లు
రామలింగార్యపోష సద్రాజభూష, శరణు శ్రీగిరిమల్లేశ శాంకరీశ. ౪౦
కలిమి సంపూర్ణమాఁకొలఁది ధర్మములేని కలిమి గాదది పెద్ద కొలిమి గాని
పత్యాజ్ఞ మీఱుమఁ బల్లదంబాడిన నాలుగాదది యెల్లతేలుగాని
సర్వజనవిరోధసత్పట్టణంబేని వీడుగాదది వల్లకాడుగాని
స్ఫురదళీకాలాపశోభఁ జెలంగెడి వాయిగాదది పాడునూయిగాని

నీకృప కపాత్రుఁడై ధాత్రి నెఱయునరుఁడు
నరుఁడుగాఁ డెన్నిచూడ వానరుఁడుగాని
రామలింగార్యపోష సద్రాజభూష
శరణు శ్రీగిరిమల్లేశ శాంకరీశ. ౫౧

పృథివి ముండ్లకు వాఁడి పెట్టిన దెవ్వఁడు పాముపండ్లవిషంబు పరపె నెవఁడు
ధరణిపై సెలయేళ్లు త్రవ్వించి రెవ్వరు తేజంబునకు వేఁడి దెచ్చిరెవరు
కస వెవ్వ రుర్విపైఁ గల్పించినా రికఁ గనకంబునకుఁ దావి గలిగ నెల్ల
నవనీతమతిమృదూన్నతిఁ జేసి రెవ్వరు నద్రికిఁ గాఠిన్య మలరు టేమి
సహజసిద్ధగుణంబు లు సరసమగును, గాని కల్పింప నిల్చునే కాలమెల్ల, రా॥

సకలధర్మజ్ఞులై సర్వజ్ఞమతులయ్యు దానధర్మంబులఁ దగిలియుంట
పరసతికూటమి పాటిగా దనియెన్ని పరధనాపేక్ష యెప్పటికి లేక
యనృతవాక్యంబుల నాడక విఖ్యాతి నాకొన్నవారికి సన్న మిడుచు
దేవతాబ్రాహ్మణాత్మికదివ్యనిష్ఠయుఁ బుత్రసంతతిచేతఁ బొలుపుగనుట
సుగుణసంపత్తిసత్కీర్తిశోభగనుట, ప్రాగ్భవంబునమిముఁగొల్చుఫలము కాదె॥

సర్వశుభాకర సర్వమంగళి మేన రాఁగి సొమ్ములు పెట్ట రమ్య మగునె
తల్లిలే కింకొక తల్లి పెంచినబిడ్డ పెంఢేలచేయువు పేదతనము
మోహంబుచేఁ గన్న మోహనీసుతునకుఁ గట్ట బట్టీయవు కటికితనము
సకలసౌభాగ్యము లన్యజనాళి కీయవు భవనామ మెవ్వఁడిఁ బరఁగు నీకు
నైన వారలభాగ్య మేనరయఁగలనె, వేఁడనన్యంబుమోక్షంబె వేఁడు వాఁడ॥

గజతురగాందోళికలునొప్పుచుండఁగ గోరాజవాహ మేకోర్కెచెపుమ
నవరత్నకాంచన నవ్యభూషలపుడ నురగభూషలు మేన నుంచుటేమి
దివ్యదుకూలము ల్తైజరిల్లుచునుండ గజచర్మధారివి గాఁగ నేమి
యిష్టపదార్థసంతుష్టి గల్గినసీకు భిక్షాటనముసేయఁ బ్రీతియేమి
లోభిరీతిని భాగ్యంబులొట్టు పెట్టిచి, యున్న నిన్నెన్నఁగలనె యాపన్నరక్ష॥

పరభామ ముట్ట నుపాయంబు గల్గదే లోకాపవాదకు లోఁగుఁగాక
బలహీను నధికుండు పరిభవింపఁగరాదె నిందింతురను భీతి నిలుచుఁ గాక
యధికారి తా స్వార్థ మపహరింపఁగరాదె యది భంగపడఁ దక్క దనుటగాక
దొరలతో వైరంబు దొడఁగింపఁగారాదె ప్రాణహానికి భయపడుట గాక
యవని దుర్మార్గవృత్తికి హానిగలదు, హాని లేకను వర్థిల్లు నమలయశము, రామ॥

కాలికిఁ జెప్పట్టిజో లెఱుంగనివారు పల్లకీ లెక్కెడి ప్రౌఢిగనిరి
కట్టుగుడ్డయు లేక కడుఁ గ్మశిం చెడివారు దివ్యాంబరప్రాప్తిఁ దేజరిలిరి
కుండకూ డెప్పుడుఁ గుడుచుచుండెడివారు బిండె తప్పేలల పెంపుగనిరి
తమిందంబలియు లేక తఱసౌవర్చెడివారు వరిపంటకంబుల బలుపుగనిరి
బందిపోట్లను ఖైదువఁ బడ్డవారు, పెద్దలై వారు నేఁటికిఁ బేరుగనిరి, రామ॥
పదుగురు మెచ్చుచు బహుమతిచ్చెడు వేళఁ బడఁగొట్టువాఁడె పో బడవకొడుకు
సభలోనఁ గూర్చుండి చదువుచుండెడి వేళఁ దప్పులెన్నెడివాఁడె ధగిడికొడుకు
ఒకరీయఁగాఁజూచి యొప్పదన్వాఁడె పో అంకుమందకుఁ బుట్టు రట్టడీఁడు
పడిఁ బీఁటపై పెండ్లి పడఁద్రోసినంతోపముసఁబొంగువాఁడె పో మోటభడవ
ఫలకిఘాతంబుఁ జేసెడిపాడురండ, లెన్నటికి విమ్ముఁ జేర రెండెంచిచూడ, రామ॥
చిక్కినపతరంబుఁ జింపఁ జూచును గాకి బలిసిన పసిపైని బాఱిదెపుడు
పీఁచుఁగు డొక్కలు పెల్లగించెడినక్క జీవించు ప్రాణిపైఁ జేరఁబోదు
తెలిపేడు నుసిపురుగ్వ తొలి యొనర్చునుగాని చెఱుపలే దెన్నిటఁ జేవకఱ్ఱ
యీఁగ తాఁ బుంటిపై నీపిఁ బెట్టునుగాని మెఱుఁగైన మేనిపై మెలఁగలేదు
దీనజనులను దుష్టవిభు తిట్టుఁగాని, చొక్కి బలవంతుఁ గన్నెత్తిచూడలేఁడు॥
గోవులఁ బడఁగొట్టి కోసి మాంసము తిను మాలలు మేదినీపాలురైరి
వీధిలో అంకులు వేడుకతో దద్దఁ బ్రాఁతలంజెలు పేరటాలైరి
యాకారపుష్టిని నతిహీనమనుజులు పండితాధికులయ్యెఁ బ్రబలి రిలను
వర్ణసంకరు లుర్వి వరధనాధిక్యులై రాజసన్మానులై రహిఁ జెలంగి
రిట్లు దుష్కాల మిలలోన నింపుమీఱ, నుత్తమకులంబు మాలకు నొత్తిగిల్లె
రామలింగార్యపోష సద్రాజభూష, శరణు శ్రీగిరిమల్లేశ శాంకరీశ. ౬౦
చిన్నవాండ్రెప్పుడుఁ జెలరేఁగి యేడ్చుట వర్షంబు వర్షించు భవన మొకట
పంట లేకను ధూమమహితమా నగ్నియు నల్లులు గుట్టెడు నవ్యశయ్య
సను బాయి కూడును ఘనపంకిలావిలసరణియు తెూరంపుజలము మఱియు
మానవాసహ్యమా మాసినబట్టయు దీప్తి హీనం బైన దీపకళిక
మాటవినసట్టి పెండ్లము మఱియు నిట్టి, పదివిధంబులు దుఃఖసంపాదకములు॥
పట్టపుదేవికి బట్ట లేక కృశింప బాసిన కబ్బునే పట్టుచీర
పండ మంచము లేక ప్రభువు దుఃఖింపఁగా బఱు పబ్బ నేర్చునే బంటునకును
జప్పిఁడియఁబలి న పడు దినములఁ బిండివంటలపైని బ్రీతి దగునె

కుండకోలయుఁ బట్టి కోరాడుదినములఁ బల్లకి నెక్కాడి భ్రాంతితగునె
కాలవిపరీతమున భోగకాంక్ష విడువఁ, జాలకున్నను నగుదురుజగతియందు॥

నక్కకు రత్నకుండనరాజి యేటికి దర్పణమేల జాత్యంధునకును
విరజాజి పూదండ విధవాంగనకు నేల కుమతికిఁ బుణ్యసద్గోష్ఠి యేల
మూర్ఖునకేటికి ముక్తి వాక్యంబులు కోపికి సౌజన్యగుణ మదేల
చక్కని వస్త్రేల ముక్కిడిదానికి సౌందర్యవతి యేల షండునకును
జారకేలకు సద్వృత్తిహారమహిమ, కఠినవిభుకేల ప్రజలదుఃఖములజోలి॥

గోవధార్జితదివ్యగోరోచనంబు రోగార్తున కొసఁగ మోహాప్తి గలదె
ఫలయుక్తపాదపంబులు ద్రెంచి తత్ఫలతతి కపుల కీయఁ జతురుఁ డగునె
చెఱువులుఖండించి చేలు గావించియుఁ జలివేంద్ర లుంచియు సరసుఁడగునె
బలవంతమున నన్యభామలఁ గవలించి దంపతిపూజ గావింపఁ దగునె
యనృతములనోటనెప్పుడు నాడుకొంచు, నతిథిఁబోషింపఁగల్గునే యధికఫలము॥

సారమేయము లోకసారిగా మొఱిఁగిన భయపడి తిరుగునే భద్రగజము
జంబుకంబులవ్యాఘ్రసమయమందు మొఱుంగఁ బెడబొబ్బలిడునో కోపెద్దమేకము
డేగలు నిజబలోద్వేగంబుఁ జూపిన సంచరింపకయున్నె సాళువంబు
సింహంబు లోకకై చెలరేఁగి ధ్వనిచేయ సాధ్వసంబందునే శరభమృగము
భువిని నీకథ నల్పులు పూరిబలుక, బరిభవించినఁ దగునే ప్రాభవంబు, రామ॥

జారునిభావంబు జారకుఁ దెలియును బాముల జాడలు పాము కెఱుక
తస్కరప్రాభవము తస్కరుం డెఱుఁగును నీరు పల్లంబైన నేల నెఱుఁగు
హింసాపరునివృత్తి హింసాపరుఁ డెఱుంగుఁ బిశునగుణంబులు పిశునుఁ డెఱుఁగుఁ
గడుఁ బతివ్రతబుద్ధి ఘనపతివ్రతగను మానిమానసవృత్తి మాని యెఱుఁగు
సజ్జనుఁ డెఱుంగు సజ్జనస్వాంతమహిమ, నిరుపమానంద వైరాగి నిన్నెఱుంగు॥

పైకంబు గూసినఁ గాకంబు గూయదే దంతివచ్చిన త్రోవ దుంతరాదె
మామిడిపూచిన మంకెన పూయదే తురగ మేగిన దారి ఖరముపోదె
సింహముల్ ధ్వనిచేయశివములు గూయవె దొరలువచ్చినత్రోవదొంగరాఁడె
నరులుండుగతిని వానరములు నుండవే ఘనవసంతమురాదె ఘర్మమట్ల
సుజనుగతి దుర్జనుం డెంతశోభనున్న, నెచ్చుతగ్గులు గల్గవే యెన్నిచూడ॥

ప్రాప్తించునొకవేళఁ బాకశాసనుకైన దైన్యయాచ్ఞావృత్తి దారుణముగ
నొకవేళ యమునకు నోడఁగూడు దుర్వారరణరంగమందుఁ బరాభవంబు

ప్రాపించు నొకవేళ భాగ్యవంతునికైన భయదదారిద్ర్యసంబాధకంబు
రాగిల్లుఁ బండితరాయని కొకవేళ ధాత్రీశసభలలోఁ దవ్వుమాట
గర్వకడియుంట భువిలోనఁ గాని మాట, మెట్టివారికినొక వేళ నగ్గకలుగు॥
పటుసౌఖ్యవిభవసంపత్తియు లేక యే హీనంబు ప్రాప్తించు మానవునకు
నిరువుర కెయ్యెడ నిష్టంబు లేక యే జగడంబు సమకూరు జగతియందు
ఘనకర్మకులనైనఁ గడుసమాధానంబు చేసి కార్యము బాగుచేయుఁ గాక
దొరకెన్న చాలదు తోరంపుమూఁకనే మానంబు కోకనే మగువలకును
నోర్వ లేక యే మనుజులీయుర్వియందుఁ, బరులమస్తంబులెన్నుటప్రౌఢగరిమ॥
గళలగ్న దివ్యముక్తాసరంబులు ద్రెంచు క్రోఁతి కాలందెలు గొలుగుకున్న
తస్కరుం డిలుసొచ్చి ధనమెల్లఁగైకొని కంచంబు విడుచునే కరుణదలఁచి
వంటింటిలోనికి వడిఁ జొచ్చి శునకంబు కుడికుండ ముట్టక మరలిచనునె
చలువబట్టలె చాకి తపాళనం బొనరించి మాలిన్యవసనము ల్గట్టకున్న
ఘాత కొడిగట్టఁ మనుజుండు కఠినబుద్ధి, సాధుబాధ యొనర్పఁడే క్ష్మాతలమున
రామలింగార్యపోష సద్రాజపూజ్య, శరణు శ్రీగిరిమల్లేశ శాంకరీశ. ౮౦
కడుహీనగతి వారకాంత గణింపదే కుణపంబునకు వాహకులును లేర
క్రోఁతిఁ బెంబడి జనకోటి చరింపదే దండధరుం డెద్దుదండ రాఁడె
ఘనవాద్యఘోషము ల్గాఁగిరెద్దుకు లేవె మాలఁడు భోజనమహిమ గనఁడె
రాతిబొమ్మకు లేదె రత్నభూషణరాజి పోతుకు వెసఁదమూ పొట్ట లేదె
దుర్నయుండైన ప్రభువుకుద్యోగమహిమ, నంతవిభవంబు గలిగిననంతెఫలము॥
మునుపున్న మాన్యము ల్నుంచకుండినఁ జాలుఁ గ్రొత్తవృత్తులు సమకూర్చినట్లు
మునుపున్న కడితరంబులు ముంచకుండెనా నిత్యోత్సవంబులు నెఱపినట్లు
వల దని కూయక పరు నీయనిచ్చినా వడివత్సరగ్రాస మిడినయట్లు
దారుణంబున నన్యధన మంటకుండెనా సత్త్రంబు లెచ్చోటఁ జల్పినట్లు
కావరంబునఁ బరసతిఁ గవయకున్న, సకలసౌఖ్యద సద్వృత్తి జరపినట్లు॥
ఖండము ల్గావించి గానుగఁ బట్టిన నించుతీ పిసుమంత డించనట్లు
కరపత్రమునఁ గోయ గట్టిరాళ్లను దీయ శ్రీగంధ వాసన చెడనియట్లు
శాణసంఘర్షణ సన్నంబులై రత్నహారంబు ఘనకాంతిఁ దేలినట్లు
పుటపాకతప్తమై పొలివోక పుత్తడి దాఁగంటఁ బసి వన్నె దాఁగనట్లు
నీచగతిఁ జెంది ధాతరా నిజగుణంబు, విడువఁ డెన్నటఁ బ్రాణంబు విడుచుఁ గాని॥

కాలరత్నముగాదె ఘనవసంతం బెన్న స్త్రీరత్న మరయఁగా సీతగాదె
భాషామణియు కాదె భవ్యకవిత్వంబు వానరత్నముగాదె వారణాసి
విద్యకు రత్నంబు వినయప్రపూర్తియు శౌర్యరత్నం బెన్న సవ్యసాచి
ధర్మరత్నంబగు దాతృత్వమహిమంబు రాజరత్నముగాదె రామమూర్తి
శక్తిరత్నంబు పార్వతి జగతియందు, దైవరత్నంబు నీవెగా తలఁచిచూడ॥
బహుజనపోషకభాగ్యాఢ్యు ప్రభువగు నెంద రాష్ట్రంభరు లిలను లేరు
భూమి ఫణాపతి మోసిన యది సర్వ మెన్ని తుష్టులు లేవి యెన్నిచూడ
ఘనపర్వతం బెన్నఁ గనక గిరీంద్రంబె గండశైలము లెన్ని గలవు ధాత్రి
మారుతం బెన్నఁగా మలయానిలంబెగా సుశిగాలి యేమి సొంపడరఁ జేయు
దైవరాజన్న నీవెగా ధరను మిగుల, నెన్ని చిల్లరదేవళ్లు నెంచ లేవు, రామ॥
రాజరత్నంబగు రాముని నడవికిఁ బంపి కైకమ్మ యేభాగ్యమందె
సుగ్రీవురాజ్యంబు సుదతిని గొని లేచిపొమ్మన్న వాలి యే భోగమందె
సాధ్వీశిరోమణి జానకిఁ గొనిపోయి దశకంఠుఁడేపాటి దశను బొందె
జనకాజ్ఞఁ దల్లిని నరకునఁ జంపిన పరశురాముం డేమి పదవిఁగాంచె
నిందమాత్రంబె వారికి నిలిచెఁగాని, సౌఖ్యమందంగఁజాలి రే జగతియందు॥
సత్యహరిశ్చంద్రు సంకటపెట్టిన కౌశికుం డేపాటి ఘనతగాంచె
ధర్మరాజును ద్యూతధర్మంబుచే నొంచి రారాజ దేపాటిరాజ్యమేలె
మానిని ద్రౌపది మానభంగము చేసి దుశ్శాసనుం డేమి తొడవుపెట్టె
నలచక్రవర్తిని నలయిక పొందించి కలిపురుషుం డెట్టి కలిమి గాంచెఁ
బరమశాంతుని సారంగధరుని కాళ్లు, నఱకఁగాఁ జేసి చెలి యేమిఁకరముగాంచె॥
తాగడించెడు వేళ దారుణంబుడు జూపు యాచకు లేతేర నధికరోష
మడిగిన మాయొక్క నర్థంబు లే దను నెడపక పడియున్న నేచి తిట్టు
మఱిమఱి వేఁడిన మాట లేకుండును విసిగి వారేగిన నేయు మ్రొక్కు
నుద్యోగదశచేత నూహారి ప్రజలను గాసినొందఁగఁజేసి ఘనధనంబు
గొంచుఁ దా మాఱుసిస్త్రి గోరనట్టి, లోభివర్ణింప నాపదిలోన లేదు, రా॥
వైశ్వదేవము చేసి బైసిమాలినదాసి కేలువట్టిన ధర్మలీల యగునె
నింటిలో నతిథికి నిష్టాన్నములు పెట్టఁ బెఱయిండ్లఁ గన్నము వేయఁ దగునె
ప్రొద్దుమాపుల దేవపూజలు సల్పుచు బందిపోటులు వేయ భావ్యమగునె
నిత్యాగ్నిసంస్కారనిర్ణయుండై ధాత్రి నన్నృతవాక్యంబుల నాడఁదగునె
యట్లుగావించునరుఁ గాలుఁడధికరోష, మునను దండించి నారకములను ద్రోయు॥

పదుగురు మెచ్చఁగాఁ బాడినయదె పాట యరికి సాధ్యంబు గానిదియె కోట
విబుధనివాసమై వెలసినయదె పేట యంబికేశు భజించునదియె పూఁట
ఫలపుష్పదళగుచ్ఛ లలితమైనదితోఁట యతిథిపూజలొనర్చుటదియె మాట
ధీరజాల్ముల కుపకారమైనదె మాట యాదటను మెచ్చినయదియె యాట
యనివచింతురు పూజ్యులహర్నిశంబు, లెఱుఁగ నేర్తురె మద్గతు లిహపరములు
రామలింగార్యపోష సద్రాజభూష, శరణు శ్రీగిరిమల్లేశ శాంకరీశ. ౮౦
పులిమీసములు పట్టి మెలివెట్టఁగావచ్చుఁ గాయంబుపై నాస గల్గకున్నఁ
బాముపాతల దన్ని భాసిల్లఁగావచ్చుఁ దల దీయు నరుభీతి దలఁపకున్న
భయదసింహాసటంబు పట్టి లాగఁగవచ్చుఁ బ్రాణహానికి భయపడకయున్న
గడుఁ బతివ్రతకరం బొడిసి పట్టఁగవచ్చుఁ గులహాని కాష్ఠలోఁ గొంకకున్న
నన్నిటికి రోయువాని కీయవనియందుఁ, జేయరానట్టిపనియేది చెప్పవయ్య॥
గుడిమ్రింగువానికి గుడిలోనిలింగంబు పిండివడియముల్లు వేలవంబు
కడుదివాణపువస్తు వడిమ్రింగువానికిఁ దవసిస్తు మ్రింగుట దారుణంబె
పరగణాల్గోఁచెడు పాపాత్మునకు నొక్క పల్లెదోఁచఁగఁ గష్టపాటె చెపుమ
బహుజనక్షేత్రము ల్పాడుచేసెడు వాఁడు భటవృత్తి ముంచు టేపాటిదొడ్డ
సత్రముల రాల్లు వేయు నపాత్రులకును, నెంతవిభవంబు గలిగిన నేమిఫలము॥
పదుగుర నొప్పించి వస్తు లిచ్చుటకంటెఁ గష్టార్జితం బొక్క కాసు మేలు
ఘనవనంబులు గొట్టి కట్టు మేడలకంటె నింపైన యొకపంచటిల్లు మేలు
పాతకుండిచ్చెడు భక్ష్యాదికముకంటె సజ్జనాగ్రణి యిచ్చు జావమేలు
ద్రోవలుగొట్టి సత్రావళి యిడుకంటె న్యాయార్జితాన్న మెంతైనఁజాలుఁ
జపలుఁడైసకలయాత్రలు సల్పుకంటె, స్థిరతమీపూజక్షణమైనఁ జేయమేలు॥
మనవిచేసిన పని మఱి యేమటంటివా సర్వజ్ఞతకు నట్టు జరగు నిపుడు
ధాతవ్రాసినవ్రాలు తప్పదటంటివా మునిసుతుఁ బ్రోచుట మొదలెసున్న
దుర్వారజననార్తిఁ ద్రోయలేనంటివా గరళంబు మ్రింగుట కల్లమాట
సకలలోకంబులు సమయింప సృజియింపఁ జాలశక్తియుఁ గలపృథులమతికి
నీకు నన్నుఁ బ్రోవభారంబె నిగమతురగ, గావనన్నుద్ధరింపు సౌఖ్యముగ నిపుడు॥
కనకగిరీంద్రంబు కార్ముకంబైయుండఁ దలపుత్త్రవట్టుట తగునె నీకు
సామేనఁ బార్వతి చక్కనై యుండఁగా గయ్యాళిగంగ యేకారణంబు
రజతాద్రి నిలయమై రాజిల్లుచుండఁగా వల్లకాటికిఁ బోవు వాంఛ యేమి

దేవాదిదేవత సేవకులై యుండ దయ్యాలతోఁ బొత్తు తగదె నీకుఁ
దల్లిదండ్రులు పెంచని తనయుకీర్తి, నున్నవాఁడవె నైన నే నెన్నువాఁడ,రా॥
కామజేత నటంచుఁ బ్రేమను దలఁచినఁ గామినీమణులను గలసినావు
సర్వసంగరహితుఁ డని పాటె వేదములన్న మహిళాంగశ్యకనహినదెలిసెఁ
గరుణామయుఁడవంచుఁగను కెంచనొక భక్తుకొడుకు మాంసముఁదినఁగోర లేదె
భక్తవాత్సల్యత పరఁగె నీయందు దన లయకారుఁ డనుఖ్యాతి లబి వహించె
జ్ఞానివనఁ జేత్త నజ్ఞాని సరణి నాకుఁ, గానఁబడె దీవువివరంబు కరుణఁజెప్పు॥
ఫాలనేత్రోద్భవ ప్రళయాగ్నికీలలు గని గంగ భంగతఁ గాంచుఁగాదె
పతివాహనము భవత్పుత్రుముఖంబును గాంచి సామజభ్రాంతిచేఁ జంపుఁగాదె
నీకుమాఱని మోదు నెఱిమయూరముఁగాంచి సర్పభూషణరాజి జంకుఁగాదె
కాత్యాయనిని భూతగణములు గాంచిన విభ్రాంతిపడి మోము వెల్లగాదె
యిట్టిగృహచర్చలన్నియు నిట్టులుండఁ, జాలకవిమంబు పెంగఁగాఁజాలినావు॥
మోహనాంగికుచంబు మొనలె నీవంకునా మోఁకాలె శివుఁడని మ్రొక్క వలద
కుంచంబు హరుఁ డని కోరిపూజింపవా కుంక నీవని మది నుండవలద
పాషాణహర వని భావించి కొలుతువా నెంత్రుకహర వని ప్రేమ వలద
సాకారుఁడ వటంచు సాగి మ్రొక్కెదమన్న నాకారశూన్యుఁడంచరయవలద
గానని న్నెట్లు పూజింతుఁగాలకంఠ, నన్నుఁగృపతోడఁ బ్రోవు మాపన్నయుతుగ॥
బ్రదికినవాళ్లు నీభక్తిగానకయుండు తనయులకంచును ధనముఁగూర్చు
మోహంబు జగతిపై మొనపుచుచుండుదు వదలఁడు క్రోధంబు పరులపైని
తానెన్నిదినములు ధరణిపై నుందునో తుదకుఁ బోమె పదారితోఁ బదెపుడు
తనువులోఁ బ్రాణము లరిగిపోయినవెన్కఁ దనువొక్క నిముసంబు దాఁచఁబోరు
వెంటరా రెవ్వరింటిలోఁ గంటనీరు, నొల్లుచుండెకి తనవారి ప్రేమకల్ల,రా॥
కాశికేఁబోయినఁ గాళ్లనొవ్వలె గాని కర్మబాధంబులు కడకుఁ జనునె
పుణ్యనదీజలంబులయందు మునిఁగిన నొడలి వంటిన మట్టి వదలిపోనె
చెలఁగి యాత్రల కేగ సిద్ధించునే ముక్తి చిత్తశుద్ధియు లేని జీవులకును
బూరిఁబూరి శివపూజ పొంగి చేయఁగ నేమి భాసురాశాపాశబద్ధులగుచుఁ
జంకశిశువును గనలేక వంకదారిఁ, బరుగుకీర్తిని నాత్మ నిర్ణ దెలియలేరు
రామలింగార్యపోషక భద్రాజహమ, శరణు శ్రీగిరిమల్లేశ శాంకరీశ. ౯౦
కర్తకర్త యటంచుఁ గనుపడించుటె కాని కర్మఫలమ్ముఁ దాఁ గానలేఁడు
వేదాంతి నని తాను విఱ్ఱవీఁగుటె కాని సుఖదుఃఖములచేత స్రుక్కుచుండు

బహు వేదశాస్త్రము ల్పఠనచేయుటె కాని దైవరాట్ప్రభుఁ డని తలఁపలేఁడు
దానధర్మంబులు తగ నొనర్చుటె కాని దుర్గుణంబులతోడఁ దొరసియుండు
డాంబికులు వీరు తమగుణాడంబరములు, మెచ్చఁజెప్పెదు రర్కొప్పై మేరుధన్వ॥

పతివతు లిద్దఱు సఖ్యంబు గావించి మెలఁగిరా గర్భం బదెవ్వఁ డగునొ
నెలదప్ప గర్భంబు నిల్చె నంచురు గాని యేపిల్లపుట్టునో యెఱుఁగ రెవరు
కైజననంబని వర్ణించుటే కాని యెన్నఁడో ప్రసవంబు నెఱుఁగ రెవరు
శిశువు కాధారమౌ స్త్రీకుచంబుల పాల వేసికిఁ బుట్టునో యెఱుఁగ రెవరు
ఏమి యెఱుఁగని తలిదండ్రు లేమినన్ను, మాయగావింప దిమ్మిఁక మఱవరాదు॥

నీరిలోఁ బుట్టిన నీరిలోఁ జెరఁగిన నీరు తామరలోన నిలువనట్లు
లాజ్యమొంతయుఁ ద్రావ నాకాశమైనరు నాజిహ్వ నాలుక నంటనట్లు
వరఁగఁ గుస్తురపువ్వు వాకంబులోఁ బట్టఁ బాకంబు పువ్వుపైఁ బాఱనట్లు
లద్దంబులోఁ జాయ లని యెంత కన్పడ్డ నద్దంబు కాచాయ యంటనట్లు
విమలవిజ్ఞాని సంసారవిధమునుండి, రాజశేఖర విగ్రహ రాజయోగి, రామలిం॥

పిసికికాయలో పువ్వు పిసికికాయలో చమ్మ నగ్ని నాజ్యంబంచె యగ్నియఁగు
తేజస్తత్త్వజలంబు తేజంబు చల్లార్చు వారిసంభవవహ్ని వారి నడఁగు
భానుమయూఖము లబ్ధువందే గ్రంథు నింమునికళలన్ని యందెనమయు
మూఢులు సంసార మోహవారిధిఁ బడి పాకంబు చుట్టిక భ్రష్టులైరి
జ్ఞానిహృత్పద్మకర్ణికాస్థానసంస్థ, తావకాకృతిఁ గని మోక్షధామమందు॥

మూఁడాఱువాకిళ్ల దూఁసి పైద్వారంబు తీసి తా దాఁటుచు దివ్యమైన
మూఁడుమూఁడాలకొండ వేడుకతో నెక్కి మేడలో వెలిఁగెడు మేటిఁ జూచి
యక్షరంబులు నాల్గు నాఱు నేకము చేసి యక్షయపదవిఁ దా నంది మిగుల
సాలోక్యసారూప్యసామీప్యసాయుజ్య మనచతుర్వర్గ సత్ఫలాంతు రొకరి
సకలమేకంబు గాఁ జేసి స్వాంతమందుఁ, బరము గనువాఁడె భువిలోనఁ బరమయోగి॥

ఈడపింగళనాడి యెగదీసి బిగఁబట్టి పట్కోశవైరుల సంహరించి
తనువుఁ బ్రాణంబును దత్త్వమందు లయించి తనువులోనున్నట్టి దైవ మెఱిఁగి
తనువుకోర్క్షులడంచి తత్త్వశూన్యాండయ్యు బిందుద్వయంబున్న చంద మెఱిఁగి
శిరసులో మెలఁగెడు శీతాంశుఁ గనుఁగొని తత్కరామృతమాని తనరి మిగుల
హృదయమందు వాసు నిన్నని ముదముతోడఁ
బ్రణవసంధానుఁ డగువాఁడె పరమయోగి

రామలింగార్యపోష సద్రాజభూష
శరణు శ్రీగిరిమల్లేశ శాంకరీశ. ౯౮

తను వను కాననతరులమధ్యంబున నహమహంకారంబె యగును మృగము
మద్వర్గ మనియెడు పారమేయంబులఁ గరణగుణంబునఁ గట్టిపెట్టి
మన మను గాలియున మతి దాని బిగియించి వాయునిరోధంబు వలలఁ జేసి
కదలనిధైర్యంబు కార్ముకంబుగఁ జేసి నిశ్చల దృష్టిచే నిల్పి గుఱియు
జ్ఞానబాణప్రయోగంబుగడలుకొలిపి, తన్మృగవధంబుగావించుఁదత్త్వవిదుఁడు॥

శివశివా యని నిన్నుఁ జింతించు మానవు రౌరవనరకము లాలిపోవు
భర్గ నీమహిమంబు పలుమాఱుఁ గీర్తింపఁ గాలునిభటు లెల్లఁ గదిసిరారు
శంకర నీపదపారసధ్యానికిఁ భూతావళి భయంబు పొందఁగ దెపుడు
త్రిపురారి యని నిన్నుఁ దివిరి నుతించిన శాస్త్రనోపద్రవశాంతి యగును
స్మరహరాయంచునినుజనుల్పాటి రేని, సిరియు సంపదలబ్బు సుసిద్ధముగను, రా॥

జయ మేరుకోదండ జయ తాండవోద్దండ జయ శాంకరీధవ జయ మహేశ
జయ పాండురపుదేహ జయ వృషేశ్వరవాహ జయ జాహ్నవీధర జయ గిరీశ
జయ జనార్దనబాణ జయ నదీశ్వరతూణ జయ భక్తపరిపాల జయ గుణాంక
జయ జగదాధార జయ దేవతామర జయ నాగభూషణ జయ సురేశ
జయ శశివతంస భవదీయసారకరుణ, మించవలె బ్రోవు విభవసమేతుఁ జేసి
రామలింగార్యపోష సద్రాజభూష, శరణు శ్రీగిరిమల్లేశ శాంకరీశ. ౯౯

శరణు మహాదేవ శాశ్వత యీశాన శంకర పరమాత్మ శరణు శరణు
దండము ఫాలాక్ష దైత్యారిపూజిత దండంబు మేరుకోదండ నీకు
వందనం బంబికావదనసరోజాతవనజబాంధవ యీశ వందనంబు
జోహారు లోకేశ జోహారు శితికంఠ జోహారు గోరాజవాహ యభవ
నీకు జోహారు శతములు ప్రాకటముగఁ, గోరియర్పింతుఁ గైకొను కొమరరాజ
రామలింగార్యపోష సద్రాజభూష, శరణు శ్రీగిరిమల్లేశ శాంకరీశ. ౧౦౦

సంపూర్ణము.

(ఇది పరిషత్పుస్తకభాండాగారములోని 3551 సంఖ్యగలది.)

ద్వితీయభాగము ముగిసెను.

శ్రీరస్తు.

శతకసముచ్చయము.

ద్వితీయభాగము.

ఇందుం బదిశతకములు గలవు.

మొదటిది:—రామకృష్ణమూర్తిశతకము.

అసంపూర్ణము. కవిపేరు తెలియదు. 76 పద్యములు మాత్రము కలవు. దీనిని బ్ర. సత్యవోలు రాధామాధవరావుగా రిచ్చిరి. ఆటవెలందులు. "రామకృష్ణమూర్తి రమ్యకీర్తి" అని మకుటము. పుట ౧-౬.

రెండవది:—అగస్త్యేశ్వరశతకము.

సంపూర్ణము, మల్లంపల్లి మల్లికార్జునపండితారాధ్యులు రచియించినది. మకుటము నాల్గవచరణమున "పెడనాభిధాన శివపూర్వస్థ్యాద్యగస్త్యేశ్వరా" అని యుండుటచే యతి సర్వత్ర "ర్వ"కు సరిపడు నక్షరముల నియమముతో నున్నది. జగ్గయ్యపేట నివాసులు బ్ర॥ శ్రీ ములుగు వీరభద్రశాస్త్రిగారు పంపినది. పెడన గ్రామములోని యీశ్వరుని కంకితము. నడుమ నడుమం గొన్నిపదములు లోపించినవి. వృత్తములు. పుట ౭-౨౧.

మూండవది:—మన్నారుకృష్ణశతకము.

పైండిపాటి వేంకట నృసింహకవి రచించినది. పోలూరిలోని మన్నారు కృష్ణస్వామి కంకితము. "చారుతరమందహాస పోలూరివాస, వారితామిత తృష్ణ మన్నారుకృష్ణ" అని మకుటము. బళ్లారిమండలము, హరపనహల్లిలోని బ్ర॥ పాలపూండి నృసింహశాస్త్రిగారివలన లభించినది. సీసములు పుట ౨౨-౪౩.

నాల్గవది:—శ్రీతిరుమలగిరి వేంకటేశ్వరశతకము.

కవి శ్రీమత్తిరుమల నల్లాన్ చక్రవర్తుల సంపత్కుమార శ్రీనివాస వేంకటాచార్యులు. ఏకప్రాస కందములు. కవివృత్తాంతము సంగ్రహముగ శతకము చివరం జేర్పంబడినది. అది జగ్గయ్యపేట నివాసులు శ్రీమాన్ తిరుమలైనల్లాన్ చక్రవర్తి సంపత్కుమార వేంకటరాఘవ చక్రవర్తి అయ్యంగారు శతకముం బంపుచు వ్రాసినది. పుట ౪౪-౫౧.

ఐదవది:—శ్రీశ్యామలాంబాశతకము.

రెండవశతక మగు అగస్త్యేశ్వరశతకమును రచియించిన మల్లికార్జునపండితారాధ్యులు రచియించినదియే. సీసపద్యము. పెడనపురీలలామ రామలింగేశ్వరస్వామివామభాగ, చంద్రశాలానభాలంబ శ్యామలాంబ "అని మకుటము. జగ్గయ్యపేట బ్ర. ములుగు వీరభద్రశాస్త్రిగారంపినది. పుట ౫౨-౬౮.

ఆఱవది:—కంచి యేకామ్రలింగశతకము.

తొంబదినాల్గు పద్యములు మాత్రమే కలవు. పరిషత్పుస్తకభాండాగారమునకై దత్తమండలములలో సంపాదింపఁబడినది. కవిపేరు తెలియదు. "మదనమదభంగ మహితక్షమాశతాంగ, కరధృతకురంగ కంచి యేకామ్రలింగ" అని మకుటము. సీసములు. పుట ౬౯-౭౬.

ఏడవది:—తిరుమల శ్రీ వేంకటేశశతకము.

భుజిమెళ్ల భగవచ్ఛాస్త్రి కృతము. రేఫప్రాస కందములు. "తిరుమల శ్రీవేంకటేశ త్రిదశాధీశా" అని మకుటము. ఇక్కవి గోవిందశతకమునుగూడ రచించెను. అందేమియు నియమములు లేవు. కవినిగూర్చి ములుగు వీరభద్రశాస్త్రి గారిట్లు వ్రాసిరి. "...భగవచ్ఛాస్త్రులుగారు క్రీ. 1894 ప్రాంతమున జగ్గయ్యపేటలో వైశ్యులు వేదోక్తమునఁ బౌరవిద్వద్బ్రాహ్మణులతో నొనర్చిన సంగ్రామమునఁ బాల్గొనిన మహావిద్వాంసులు, నాఁటికే వారికి షష్టిపూర్తియైనది. బాలప్రాయముననే 1. యీ తిరుమలగిరి వేంకటేశశతకము 2. గోవిందశతకము, 3. శంకరవిజయము (హరికథ) మున్నగు తెలుఁగు కృతులు రచియించినారు. వీరు సంస్కృతమున స్తోత్రములు, ఉపన్యాసములు పెక్కులు వ్రాసియుండిరి. వీరి పౌత్రు లున్నారు. వారికడనే కొన్ని పత్రములు సేకరించి వ్రాసి యీ రెండు శతకములు పరిషత్తునకు సమర్పించుకొను భాగ్యము నేను గాంచితిని." అని. పుట ౭౭-౯౪.

ఎనిమిదవది:—మనోహరశతకము.

లకారప్రాసయు తోత్పలమాలలు-పరశురామపంతుల రామమూర్తికవి. "అంబాలపురీశ రాఘవనృపాల మహీతనయా మనోహరా" అని మకుటము. పరిషత్పుస్తకభాండాగారములోనిది. పుట ౯౫-౧౦౬.

తొమ్మిదవది:—మనశ్శతకము.

పరశురామపంతుల లింగమూర్తికవి ? కందములు. పరిషత్పుస్తకభాండాగారములోనిది. పుట ౧౦౭-౧౧౪.

పదియవది:—శ్రీగిరిమల్లేశశతకము.

"రామలింగార్యపోష సద్రాజభూష, శరణు శ్రీగిరిమల్లేశ శాంకరీశ" అని మకుటము. కొమరరాజు రామలింగార్యకవికృతము. సీసపద్యములు. పరిషత్పుస్తకభాండాగారములో నున్నదానికిఁ బ్రతి. పుట ౧౧౫-౧౩౨.